## సెప్టెంబరు చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తాం: మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

14 రోడ్ల నిర్మించేందుకు రూ.2,500 కోట్ల మేర మున్సిపల్ అధికారులు టీడీఆర్ బాండ్లు జారీ చేయగా, అందులో వైసీపీ నేతలు భారీగా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడం తెలిసిందే. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ టీడీపీ బాండ్ల జారీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. దీనిపై ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పందించారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని వెల్లడించారు. సెప్టెంబరు చివరినాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాల నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. టీడీఆర్ బాండ్లలో వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని, వైసీపీ పాలనలో అవినీతిని కొత్త పుంతలు తొక్కించారని మంత్రి నారాయణ విమర్శించారు. ఇక, పురపాలక శాఖలోని సమస్యలను 6 నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. సెప్టెంబరు 13న రాష్ట్రంలో మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని వెల్లడించారు.

## విశాఖలో అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ.. భరతమాత సేవ కోసం పోటా పోటీగా...

అమరావతి: అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ విశాఖలో ప్రారంభమైంది. సెప్టెంబర్ 5 వరకు జరిగే ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన అభ్యర్థులు హాజరవుతున్నారు. విశాఖ పోర్ట్ డైమండ్ జూబ్లీ స్టేడియంలో ఈ ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. అర్ధరాత్రికి భారీగా అభ్యర్థులు చేరుకున్నారు. అయితే రాత్రి భారీ వర్షం విశాఖలో కురవడంతో.. ఫిజికల్ టెస్ట్ లో రన్నింగ్ ఈవెంట్ ను బీచ్ రోడ్డుకు మార్చారు. ప్రత్యేక బస్సుల్లో పోర్ట్ స్టేడియం నుంచి అభ్యర్థులను బీచ్ రోడ్డుకు తరలించారు. అక్కడ బ్యాచ్‌కు 100 మంది చొప్పున 16 వందల మీటర్ల రన్నింగ్ లో ఎంపిక నిర్వహిస్తున్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ టెక్నికల్ విభాగాల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. రిటర్న్ టెస్ట్ పాస్ అయిన అభ్యర్థులు.. ఫిజికల్ టెస్ట్ కు హాజరవుతున్నారు. ఫిజికల్ టెస్ట్ పాస్ అయిన తరువాత మెడికల్ టెస్ట్ ఉంటుంది. బీచ్ రోడ్ లో 1600 మీటర్ల రన్నింగ్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు.. మళ్లీ పోర్ట్ స్టేడియం కు తరలిస్తున్నారు. అక్కడ ఫిజికల్ టెస్ట్ లోని పరీక్షలు నిర్వహిస్తారు. రిక్రూట్మెంట్ జరిగే ప్రాంతంలో యాంబులెన్సు, మెడికల్ వాటర్ ఫెసిలిటీని ఏర్పాటు చేశారు. ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి మేజర్ శశాంక్ ఎంపికల ప్రక్రియలను పర్యవేక్షిస్తున్నారు. అగ్నివీర్ ఫిజికల్ టెస్ట్ కోసం అభ్యర్థులు భారీగా హాజరవుతున్నారు. రోజుకు 1000 మంది చొప్పున అభ్యర్థులకు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారు. తొలి రోజు 876 మంది హాజరయ్యారు. ఎలాగైనా ఈ సెలక్షన్స్ లో పాసై.. నాలుగేళ్లపాటు దేశానికి సేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నారు అభ్యర్థులు. బీచ్ రోడ్ లో 1600 మీటర్ల ఫిజికల్ రన్నింగ్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పది రోజులపాటు సాగే ఈ ర్యాలీలో.. వర్షం కురిస్తే బీచ్ రోడ్లో రన్నింగ్ నిర్వహిస్తారు. లేకుంటే పోర్ట్ స్టేడియం లోనే ఫిజికల్ టెస్ట్ కు సంబంధించిన అన్ని పరీక్షలు నిర్వహిస్తారు. అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్ కార్డు కచ్చితంగా అభ్యర్థులు తీసుకురావాల్సి ఉంటుందని అంటున్నారు అధికారులు.

## అనాథ, పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి ఆమె

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆ మ హోనీ యురాలికి మన స్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నట్టు ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తెలిపారు. పేద ప్రజలు, రోగ పీడితులు, కుష్టు వ్యాధిగ్రస్తులు, అనాథ పిల్లలే తన ఆస్తిగా భావించి... వారందరినీ అక్కున చేర్చుకున్న మానవతామూర్తి మదర్ థెరిసా అని కీర్తించారు. ఎంతోమంది అనాథలు, అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అంతేకాకుండా... అనాథ, పేద పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి ఆమె అని అభివర్ణించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నగరంలోని నిర్మల్ హృదయ్ భవన్ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేలా వారికి సహాయ సహకారాలు అందించామని జగన్ వెల్లడించారు. ఆ భవనం కాంప్లెక్స్ ను ఆనాడు తానే ప్రారంభించానని, అందుకు ఎంతో సంతోషిస్తున్నానని తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను కూడా జగన్ పంచుకున్నారు.

## రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

మొదటి పేజి తరువాయి

కేటీఆర్ రాష్ట్రంలో పెరుగుతున్న డెంగీ మరణాలపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణ లో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతోంది. కానీ, వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు కథనాలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు ఉన్నాయి. ఈ డేటాను ఎవరు దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారు..? అని కేటీఆర్ మండిపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా మందులు, బెడ్స్ లేవు. చాలా ఆసుపత్రుల్లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు రోగులు ఉండి చికిత్స పొందుతున్న దారుణపరిస్థితి' అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని రాష్ట్ర ప్రధానకార్యదర్శి శాంతికుమారిని కేటీఆర్ కోరారు. అలాగే వివిధ వార్తా పత్రికల్లో డెంగీ మరణాలపై ప్రచురితమైన కథనాల తాలూకు క్లిపింగ్స్‌ను ఈ ట్వీట్‌కు కేటీఆర్ జత చేశారు.


## లడఖ్ లో కొత్తగా 5 జిల్లాలు... మోదీ సర్కారు నిర్ణయం

మొదటి పేజి తరువాయి

లడఖ్ లో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రభుత్వ సేవలను ఇంటి వద్దే పొందే అవకాశం లభిస్తుందని హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు లడఖ్ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. అయితే, లడఖ్ వాసులు తమకు రాష్ట్ర హోదా కావాలని డిమాండ్ చేస్తుండగా... కేంద్రం మాత్రం మరో ఐదు జిల్లాలను ఏర్పాటు చేయడం గమనార్హం. కొత్త జిల్లాల పేర్లను కూడా అమిత్ షా ప్రకటించారు. అవి... జాంస్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, ఛాంగ్ థాంగ్. ఈ ఐదు కొత్త జిల్లాలతో లడఖ్ లో మొత్తం జిల్లాల సంఖ్య ఏడుకు చేరిందని చెప్పారు. లడఖ్ సర్వతోముఖాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన అవకాశాల కల్పన, మెరుగైన పాలన అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా మరోమారు పేర్కొన్నారు. అభివృద్ధి వైపు లడఖ్ చేస్తున్న ప్రయాణంలో కొత్త జిల్లాల ఏర్పాటు నిర్ణయం మరో ముందడుగు అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. లడఖ్ వాసులకు ఆయన అభినందనలు తెలిపారు.

## కోల్?కతా వైద్యురాలి? హత్యాచార ఘటన.. అమెరికాలో వైద్యుల నిరసన!

మొదటి పేజి తరువాయి




దీంతో బాధితురాలికి మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. నిందితులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అందరూ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఇదిలా వుంటే.. ఈ హత్యాచార ఘటనపై తాజాగా అమెరికాలోనూ పలువురు వైద్యులు ఆందోళన బాటపట్టారు. విధి నిర్వహణలో హత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్‌కు న్యాయం జరిగేందుకు అంతా కలిసి రావాలంటూ ఈ సందర్భంగా వైద్యులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే వారు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలను రక్షించాలని డాక్టర్లు నినదించారు. ఈ నిరసనల్లో పాల్గొన్నవారిలో హ్యూస్టన్, టెక్సాస్ మెడికల్ సెంటర్‌కు చెందిన వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉన్నారు. వీరిలో చాలా మంది ఇండియాలో వైద్య శిక్షణ పొందడం గమనార్హం. భారత్‌లోని ఆసుపత్రులలో వైద్యులపై హింసను అరికట్టడానికి, నిందితులను శిక్షించడానికి నిర్ణయాత్మక సమర్థవంతమైన చట్టం లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు తెలిపారు. ఏళ్లుగా అందరినీ ఈ సమస్య కలవరపెడుతోందన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకే రక్షణలేకుంటే ఎలా? అని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# వలంటీర్ల పై చంద్రబాబు కీలక నిర్ణయం!

మొదటి పేజి తరువాయి



ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ చొప్పున నియ మించారు. వీరి ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల గుర్తింపు, ప్రభుత్వ సేవల వివరాలను తెలియజేస్తూ వచ్చారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ముందు టీడీపీ, జనసేన కూటమి అధి కారం లోకి వస్తే వలంటీర్ వ్యవస్థను ఎత్తేస్తారని వైసీపీ తీవ్రంగా ప్రచారం చేసింది. వలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా 2.30 లక్షల మంది ఉండటంతో టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అప్రమత్త మయ్యారు. తాము అధికారం లోకి వచ్చినా వలంటీర్ వ్యవస్థను రద్దు చేయబోమని స్పష్టం చేశారు. అంతేకాకుండా జగన్ ప్రభుత్వం వలంటీర్లకు నెలకు రూ.5 వేలే ఇచ్చిందని.. తాము అధికారంలోకి వస్తే నెలకు రూ.10 వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అయితే కూటమి అధి కారంలోకి వచ్చి దాదాపు మూడు నెలలవుతున్నా ఇంతవరకు వలంటీర్ల విషయం తేల్చడం లేదు. ప్రధానంగా వలంటీర్లను గత ప్రభుత్వం ఇంటి వద్దే లబ్ధి దారులకు పింఛన్ల పంపిణీకి వాడుకుంది. ప్రతి నెలా 1నే వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు గత ప్రభుత్వం పెన్షన్ ఇచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, ఇతర ఉద్యోగుల ద్వారా పింఛన్ల పంపిణీ చేస్తోంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నెలలో మొదటి రెండు రోజుల్లోనే పింఛన్ల పంపిణీని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. అంతేకాకుండా పింఛన్ ను ఒకేసారి రూ.1000 పెంచింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోకపోవడంతో వలంటీర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. కాగా ఎన్నికల ముందు లక్ష మందికి పైగా వలంటీర్లతో వైసీపీ నేతలు రాజీనామాలు చేయిం చారు. ఎన్నికల ప్రక్రియలో వలంటీర్లను వాడుకోవద్దంటూ ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఎన్నికల ప్రచారంలో వలంటీర్ల సేవలను వాడుకుని లబ్ధి పొందడానికి వైసీపీ నేతలు వారితో రాజీనామా చేయించారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని.. అప్పుడు తిరిగి వలంటీర్లుగా తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ నేతల మాటలు నమ్మిన వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి వారి తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో వలంటీర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యేలు, మంత్రులకు మొర పెట్టుకుంటున్నారు. వైసీపీ నేతల ఒత్తిళ్లు, బెదిరింపులతోనే తమ ఉద్యోగాలకు రాజీనామా చేశామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ శివప్రసాద్ కీలక ప్రకటన చేశారు. వలంటీర్లను కొనసాగిస్తామని తెలిపారు. వారి సేవలను వాడుకుం టామన్నారు. అలాగే గత రెండు నెలలుగా నిలిచిపోయిన వారి జీతాలను కూడా చెల్ మని లిస్తాని ప్రక టించారు. ఈ మేరకు ఆర్థిక శాఖకు జీతాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపామచెప్పారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వారికి నెలకు రూ.10 వేలు ఇస్తామని వెల్లడించారు. దీంతో వలంటీర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఉద్యోగాలకు రాజీనామా చేసినవారిని తిరిగి తీసుకునే ఉద్దేశంతో ప్రభుత్వం లేదని తెలుస్తోంది.

# జగన్ జీపీఎస్ నే మోడీ యూపీఎస్ నా ?

మొదటి పేజి తరువాయి



దాంతో పాటు పెరిగిన జీవిత కాలం నామినీగా ఉన్న వారికి ఇచ్చే ఫ్యామిలీ పెన్షన్ ఇవన్నీ కలుపుకుంటూ ఒక ప్రభుత్వ ఉద్యోగికి కనీసంగా వందేళ్ళ పాటు ప్రభుత్వం జీతం పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ కింద కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇది అంతకంతకు పెను భారంగా మారుతోంది. ఖజా నాకు చిల్లు పెడుతోంది. వచ్చే రూపా యలో జీతాలు పెన్షన్లకు తొంబై పైసలు ఖర్చు పోతూ ఉంటే ఇక అభివృద్ధికి సంక్షేమానికి ఎక్కడ నుంచి తెచ్చి ఖర్చు చేయాలి అన్న చర్చ కూడా ఉంది. రిజర్వ్ బ్యాంక్ కూడా పాత పెన్షన్ విధానం అయితే రాష్ట్రాలు అప్పుల కుప్ప అవుతాయని హెచ్చరించింది. ఈ క్రమంలో 2004 తరువాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కొలువులలో చేరిన వారికి కొత్త పెన్షన్ విధానం అమలు చేసేలా విధానాలను రూపొందించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ గా దానికి పేరు పెట్టారు. దీని ద్వారా వీలైనంత వరకూ ఖర్చు తగ్గించుకునేందుకు ప్రభుత్వాలు చూస్తున్నాయి. అయితే రాష్ట్రాలు ఆర్థిక పరిస్థితులు బాగుంటే పాత పెన్షన్ విధానం అమలు చేసుకోవచ్చు అని ఈ చట్టంలో నాడే కేంద్రం వెసులుబాటు ఇచ్చింది. అయితే ఈ రోజున దేశమే అప్పుల్లో ఉంది రాష్ట్రాలకు ఆ వెసులుబాటు ఎక్కడిదీ. ఎన్నికల్లో ఓట్ల కోసం ఉద్యోగుల మద్దతు కోసం పాత పెన్షన్ స్కీమ్ అమలు చేస్తామని చెబుతున్నా ఆచరణలో మాత్రం చేయలేక చేతులు ఎత్తేస్తున్నారు. దానికి ఉదాహరణ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సీపీఎస్ ని రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. కానీ అయిదేళ్ల కాలంలో అమలు చేయలేదు. దాని ప్లేస్ లో జీపీఎస్ ని తెచ్చింది. అంటే గ్యారంటీ పెన్షన్ స్కీమ్ అన్న మాట. అయితే ఉద్యోగులు దీనిని వ్యతిరేకించారు. టీడీపీ కూటమికి ఓటేశారు. టీడీపీ కూటమి పాత పెన్షన్ స్కీమ్ ని తిరిగి తెస్తుందని ఆశగా చూస్తున్నారు. అయితే అదంతా ఈజీ కానే కాదు. జగన్ చేసినదే బెటర్ అన్న చర్చ కూడా అప్పట్లో ఆర్థిక నిపుణులతో పాటు మేధావులలోనూ వచ్చింది. అటు పాత పెన్షన్ కాకుండా ఇటు సీపీఎస్ కాకుండా వయా మీడియాగా తెచ్చిన జీపీఎస్ వల్ల ఉద్యోగులకు బాగానే లాభాలు ఉంటాయని తేల్చిన వారూ ఉన్నారు. అయితే ఉద్యోగులలో పాత పెన్షన్ విధానం మీద మోజు పోలేదు. ఈ క్రమంలో కేంద్రం ఇపుడు కొత్త ఉద్యోగుల కోసం తెచ్చిన ఏకీకృత పెన్షన్ విధానం అంటే యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ జగన్ తెచ్చిన జీపీఎస్ విధానంగానే ఉంది అని అంటున్నారు. ఒక విధంగా ఏపీలో వైసీపీ ప్రభుత్వం చూపిన దారిలో కేంద్రం అడుగులు వేసింది అని వైసీపీ నేతలు చెబుతున్నారు ఏపీలో నాటి సీఎం వైయస్ జగన్ తీసుకొచ్చిన గ్యారెంటీ పెన్షన్ స్కీం (జీపీఎస్) తరహాలోనే కేంద్రం కూడా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)కి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. యూపీఎస్ లో చూస్తే కనుక ఒక కొత్త ఉద్యోగ విరుమణ తర్వాత చివరి జీతం బేసిక్‌లో 50 శాతం పెన్షన్‌గా అందచేయాలని నిర్ణయించారు. నిజానికి జగన్ తెచ్చిన జీపీఎస్ లోనూ ఇదే విధానం ఉంది. ఆ విధంగా చేయడం వల్ల సీపీఎస్ కంటే కూడా గరిష్టంగా ఉద్యోగి లాభాన్ని పొందుతాడు అని నాడు వైసీపీ నేతలు వివరించారు. కానీ ఉద్యోగులు ఎందుకో ఒప్పుకోలేదు. అయితే ఇదే జీపీఎస్ తరహాలో కేంద్రం తెచ్చిన యూపీఎస్ ను చూసిన వైసీపీ నేతలు మా దారిలోనే కేంద్రం నడచింది కాబట్టి మా జగన్ విజనరీ అంటున్నారు. ఇక జీపీఎస్ ని ఆనాడు వ్యతిరేకించిన టీడీపీ అధినేత ప్రస్తుతం సీఎం చంద్రబాబు కేంద్రం కొత్తగా తెచ్చిన యూపీఎస్ విధానం మీద ఎలా స్పందిస్తారు అని కూడా ప్రశ్నిస్తున్నారు. కేవలం జగన్ పైన కోపంతో ఇన్నాళ్లు జీపీఎస్‌ను వ్యతిరేకించిన చంద్రబాబు పాత పెన్షన్ స్కీం అమలు చేస్తారా లేక జీపీఎస్ అని జగన్ తెచ్చిన దానిని అమలు చేస్తారా అన్నది వైసీపీ సంధిస్తున్న ప్రశ్న. అయితే జీపీఎస్ అంటే ప్రభుత్వ ఉద్యోగులు అసలు అంగీకరించరు. మరి ఏమిటి మాకూటమి ప్రగ్గం అన్నది భుత్వమే నిర్ణయించుకోవాలి. అయితే కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ చూపిన బాటలో అదే పేరుతో యూపీఎస్ అని చెప్పి ఇక్కడ ఎన్డీయే సర్కార్ ఉద్యోగులకు దానిని అమలు చేయవచ్చు. ఇంతకంటే అయితే ప్రభుత్వం వద్ద మార్గం. లేదు పాత పెన్షన్ స్కీమ్ అంటే ఖజానా పూర్తిగా ఆరిపోతుంది. ఆ సంగతి అందరి కంటే చంద్రబాబుకే బాగా తెలుసు అని అంటున్నారు.

# టీపీసీసీ చీఫ్ పై పంతం నెగ్గించుకున్న సీఎం రేవంత్.. ఆయనకే పదవి

మొదటి పేజి తరువాయి

అంతకుముందు కాసు బ్రహ్మానంద రెడ్డి ఇలా మాట బలమైన నాయకుడిగా ఉండేవారని చెబుతారు. అయితే, ఇప్పటి తరంలో ఆ స్థాయి గల నాయకులు కష్టమే. కానీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త అధ్యక్షుడి నియామకంలో రేవంత్ తన ముద్ర చూపారనే మాట వినిపిస్తోంది. సుదీర్ఘ తర్జన భర్జనల అనంతరం కాంగ్రెస్ హైకమాండ్ టీపీసీసీ కొత్త అధ్యక్షుడి నియమాకాన్ని త్వరలో ప్రకటించనుందనే మాట వినిపిస్తోంది. బీసీకే.. కానీ రేవంత్ చాయిస్ కే.. రేవంత్ మాటను గౌరవిస్తూనే.. డిప్యూటీ సీఎం భట్టి, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ అభిప్రాయానికి విలువిస్తూనే.. కొత్త అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన నాయకుడికి పగ్గాలు ఇవ్వనున్నట్లు సమాచారం. చివరి వరకు పలువురు పోటీ పడినా.. సీఎం రేవంత్ సూచించిన నాయకుడి వైపు అధినాయకత్వం మొగ్గు చూపిందని చెబుతున్నారు. సోమ లేదా మంగళవారాల్లో కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తారని పేర్కొంటున్నారు. కాగా, బీసీ, గిరిజన, ఎస్సీ నేతల నుంచి ముగ్గురి పేర్లపై ప్రధానంగా చర్చ జరిగిందని.. బీసీని ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. అదికూడా రేవంత్ సూచించిన నాయకుడికే పగ్గాలు ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. ఆయనకేనా..? సీఎం రేవంత్ అభిప్రాయానికి విలువిచ్చిన కాంగ్రెస్ హై కమాండ్.. టీపీసీసీ చీఫ్ గా కొత్తగా ప్రజాప్రతినిధి అయిన నాయకుడికే అవకాశం ఇస్తుందని సమాచారం. ఈయన సామాజిక వర్గానికే చెందిన మాజీ ప్రజాప్రతినిధి పోటీ పడినప్పటికీ.. రేవంత్ ఎంపిక ప్రకారం కొత్త నాయకుడికే ఓటు వేసినట్లు పేర్కొంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు.. 2028 లక్ష్యంగానూ ఈ ఎంపిక చేపట్టినట్లు సమాచారం. ఇంతకూ ఎవరా చాయిస్? టీపీసీసీ చీఫ్ గా రేవంత్ ఎంపిక ఎవరై ఉంటారు? అనేది చూస్తే.. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఇటీవలే ఎమ్మెల్సీ అయిన బొమ్మ మహేష్ గౌడ్ అని తెలుస్తోంది. రేవంత్ కాంగ్రెస్ లోకి వచ్చినప్పటినుంచి పీసీసీ అధ్యక్షుడు, సీఎం అయిన సమయంలోనూ మహేష్ పూర్తి మద్దతు పలికారు. రేవంత్ కు వ్యతిరేకంగా గళం వినిపించినవారిని అడ్డుకున్నారు. దీంతో తన లక్ష్యాలకు తగినట్లుగా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు రేవంత్.. టీపీసీసీ చీఫ్ గా మహేష్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాగా, రేవంత్ దక్షిణ తెలంగాణకు చెందిన వ్యక్తి కావడంతో.. ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇక కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ నుంచి అనేక హోదాల్లో మహేష్ కాంగ్రెస్ లో పనిచేశారు. జనవరిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు.

## 15 ఏళ్ల తర్వాత కూల్చివేతలా? హైడ్రా దూకుడుకు హైకోర్టు ప్రశ్నలు

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ దీని పూర్తి పేరు. పేరుకు తగ్గట్టే హైదరాబాద్ లో ప్రస్తుతం హైడ్రా ఎఫెక్ట్ నడుస్తోంది. జీహెచ్ ఎంసీతో పాటు నగర శివార్లలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లోనూ హైడ్రా ఆపరేషన్ కొనసాగుతోంది. అక్రమ కట్టడాలపై హైడ్రా బుల్డోజర్లను ప్రయోగిస్తోంది. చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను అడ్డుకుంటోంది. అయితే, గత ఆదివారం తెల్లవారుజామునే రంగంలోకి దిగి గండిపేట మండలంలోని బడా బడా వ్యక్తుల నిర్మాణాలను పడగొట్టింది. తదుపరి లక్ష్యం జంట జలాశయాలు హిమాయత్ సాగర్-గండిపేట పరిరక్షణకు ఉద్దేశించిన జీవో111 నిబంధనలను ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేత అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో వాటి సమీపంలోని జన్వాడలో ఉన్న ఫాం హౌస్ ను కూల్చొద్దంటూ ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కోర్టు పలు కీలక ప్రశ్నలు వేసింది. హైడ్రా పరిధులు ఏమిటి? అసలు హైడ్రా పరిధులు ఏమిటి? అంటూ అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ)ని హైకోర్టు ప్రశ్నించింది. కూల్చివేతలు ఏమిటని నిలదీసింది. దీనికి సమాధానంగా ఏఏజీ స్పందిస్తూ.. హైడ్రా ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని తెలిపారు. దీంతో స్థలం కొనుక్కున్నవారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు కదా.. స్థానిక సంస్థల అనుమతితోనే నిర్మాణాలు చేపడతారు కదా..? 15-20 సంవత్సరాల తర్వాత హైడ్రా వచ్చి అక్రమం అంటూ కూల్చివేస్తే ఎలా? అంటూ హైకోర్టు ప్రశ్నించింది. చెరువుల పరిరక్షకే హైడ్రా హైడ్రా హైదరాబాద్ మహా నగర పరిధిలో చెరువుల పరిరక్షణకే ఏర్పాటైందని ఏఏజీ హైకోర్టుకు తెలిపారు. ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి వేసిన పిటిషన్ కు విచారణ అర్హత లేదని పేర్కొన్నారు. జన్వాడలో ఉన్న ఫాం హౌస్ జీవో 111 పరిధిలోకి వస్తుందన్ను. దీని పరిధిలోని భూములు, ఫాంహౌజ్ లను నీటి పారుదల శాఖ చూస్తోందని వివరించారు. వీటిని కూల్చివేసే హక్కు హైడ్రాకు లేదన్నారు. అయితే కూల్చివేతలపై చర్చించాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది.

## ఏపీ ప్రజలకు అన్నా క్యాంటీన్ లపై కడుపు నిండే వార్త!

మొదటి పేజి తరువాయి



ఇప్పటికే ఏపీలోని పేద ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనాన్ని అందిస్తూ అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇక రాష్ట్రవ్యాప్తంగా మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక ఈ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నేడు వెల్లడించారు.

తిరుమలలో శుభవార్త చెప్పిన మంత్రి నారాయణ

ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుమల కి వెళ్ళిన మంత్రి నారాయణ విఐపి విరామ సమయంలో తిరుమల స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు వేదఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీవారిని దర్శించుకున్న తర్వాత ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన నారాయణ అన్న క్యాంటీన్ ల పైన శుభవార్త చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంతో ఉండాలని శ్రీవారిని కోరుకున్నానని మంత్రి నారాయణ వెల్లడించారు.

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వంద అన్నా క్యాంటీన్ లు

సీఎం చంద్రబాబు సూచనలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగుపరిచే విధంగా మంత్రులందరం కృషి చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు .రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఇదే సమయంలో పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లను గురించి మాట్లాడిన నారాయణ ఇప్పటికే రాష్ట్రంలో వంద అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

మరో 75 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్

సెప్టెంబర్ 13వ తేదీన మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్టు ఆయన వెల్లడించారు. అన్న క్యాంటీన్ల ద్వారా ఉదయం 7:30 గంటల నుండి 10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12:30 గంటల నుండి మూడు గంటల వరకు భోజనం, రాత్రి 7:30 నుండి 9 గంటల వరకు రాత్రి భోజనం అయిదు రూపాయలకే అందిస్తున్నారు.

సెప్టెంబర్ 13న అన్నా క్యాంటీన్ ల ప్రారంభం

ఆదివారం మినహా వారంలో అన్ని రోజులు అన్నా క్యాంటీన్ లు రాష్ట్రంలో పేద ప్రజల కోసం అందుబాటులో ఉంటున్నాయి. ఇక ఇదే క్రమంలో మళ్లీ సెప్టెంబర్ 13న మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్టు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు.

శాసనసభ

సంపాదకీయం

# విలీన రాజకీయాల్లో లీనం

## (విశ్లేషణ)

బిఆర్ఎస్ కన్నా చాలా ముందే తనది జాతీయ పార్టీ అని, తాను ఆ పార్టీకి జాతీయ అధ్యక్షుడిననీ, తన కుమారుడు లోకేష్ జాతీయ ప్రధాన కార్యదర్శి అని టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించుకున్నారు. అయితే ఆయన తెలంగాణ వదిలిపెట్టి 2015లో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయాక తెలంగాణలో పార్టీ దాదాపుగా మూతపడింది. పరిస్థితు లూ బాగా మారాయి. తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు బలంగా తలపడే క్రమంలో తెలంగాణ అస్తిత్వం కలిగిన ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్సే ఉనికి కోసం పోరాడుతుంటే చంద్రబాబు వచ్చి ఏం చేస్తారు అన్నది ఇక్కడ ప్రశ్న. పక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్నంత మాత్రాన మళ్ళీ తెలంగాణలో చక్రం తిప్పుతానని చంద్రబాబు అనుకుంటే అది భ్రమ. గతంలో ఆయన తెలంగాణలో నియమించిన పార్టీ అధ్యక్షులు వరుసగా అధికార పక్షానికి వలసపోయిన విషయం ఆయన మరిచిపోయి ఉండరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపిలో చేరుతుందని చెపుతూ ఎవరెవరికి ఏ పదవులు లభిస్తాయో కూడా చెప్పేశారు. ఇది వాస్తవం కాకపోయినా సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇట్లా మాట్లాడితే ఆయన వద్ద ఏదన్నా సమాచారం నిజంగానే ఉందేమో అన్న అనుమానం కొంత అయినా కలగకపోదు. వెంటనే దానికి విరుగుడుగా కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సంజయ్ బిఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనం కానుందని, అక్కడ ఎవరెవరికి ఏ పదవులు లభించనున్నాయో చెప్పారు. ఇది మొత్తానికి విషయాన్ని తేలిక చేసినా ఇంతకు ముందే చెప్పుకున్నట్టు రెండు జాతీయ పార్టీలూ బిఆర్ఎస్‌ను ఒక ఆట ఆడుకుంటున్నాయన్నది మాత్రం వాస్తవం. తెలంగాణ రాజకీయాల్లో ఒక వింత పరిస్థితి ప్రస్తుతం నెలకొని ఉంది. ప్రధాన రాజకీయ పక్షాలలో ఒక పార్టీకి మినహాయిస్తే దేనికీ అధ్యక్షులు లేరు. పార్టీలు పని చేస్తున్నాయి కదా అధ్యక్షులతో ఏం పని అని ఎవరైనా అనవచ్చు. ప్రాంతీయ పార్టీలకు అయితే అధ్యక్షుల ప్రాధాన్యత ఉంటుందేమో కానీ జాతీయ పార్టీలకు ఎవరు అధ్యక్షులుగా ఉన్నా ఏం ప్రయోజనం, స్వతంత్రంగా పని చేయలేరు కదా అని కూడా వ్యాఖ్యానించవచ్చు. నిజమే ఇప్పుడు తెలంగాణలో రెండు జాతీయ పార్టీలూ బలంగా ఉన్నాయి. ఎంత బలంగా అంటే 13 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం సాగించి రాష్ట్రాన్ని సాధించుకుని అధికారంలోకి వచ్చి దాదా పు 10 ఏళ్లు తెలంగాణను పాలించిన ప్రధాన ప్రాంతీయ పార్టీకి ఊపిరి సలపని విధంగా. ఆ పార్టీ భారత రాష్ట్ర సమితి తనదీ జాతీయ పార్టీ అని ప్రకటించుకుని పేరు మార్చుకున్నా తెలంగాణ సరిహద్దులు దాటి వెళ్లలేని స్థితిలో స్వరాష్ట్రంలో కూడా పలచబడిపోయిన పరిస్థితి. ఆ పార్టీకి అధ్యక్షుడు ఉన్నా సమస్యల మీద పోరాటానికి ఆయన ప్రజాక్షేత్రంలో ఎక్కడా కనబడరు. సమయం వచ్చినప్పుడు ఆయన కదనరంగంలో దూకుతారని అనుయాయులు చెప్తున్నా ఆ సమయం ఎప్పుడొస్తుందో వాళ్ళకు కూడా తెలియదు. తెలంగాణ శాసన సభ సమావేశాలు ప్రతిపక్ష నాయకుడి ఉనికి లేకుండానే జరిగిపోతున్నాయి. తెలంగాణ శాసనసభలో బలం లేకపోయినా గతం కంటే మె రుగ్గా 8 స్థానాలతో ప్రతిపక్షంలో ఉన్న భారతీయ జనతా పార్టీ లోక్‌సభలో ఏకంగా కాంగ్రెస్‌తో సమానంగా 8 స్థానాలు సం పాదించి తన బలాన్ని బాగా పెంచుకుంది. తెలంగాణలో బిజె పి ఇంత బలం పెంచుకోడానికి ఈ రాష్ట్రంలో ఆ పార్టీకి సహజ ప్రజాబలం పెరగడం మాత్రం కారణం కాదు. పదేళ్ళు అధికారంలో ఉండి తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను కొనితెచ్చుకున్న భారత రాష్ట్ర సమితి కారణం. బిఆర్ఎస్ ఎంత బలహీనపడితే బిజెపికి అంత లాభం అన్న విషయం ఇప్పటికే రుజువైంది. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలలో కనీసం నాలుగు స్థానాల్లో బిఆర్ఎస్ పరోక్షంగానే అయినా బిజెపి గెలుపునకు దోహదపడిందన్న ప్రచారంలో కొంత నిజం లేకపోలేదు. అగ్ర నా యకత్వం మాట ఎ ట్లా ఉన్నా కింది స్థా యిలో స్థానిక నాయకత్వం, శ్రేణులూ తమ పార్టీ బలహీనపడిందని అనుకున్నప్పుడు ప్రత్యామ్నాయం కోసం చూడటం సహజం . ఒక దశలో బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున జరిగినది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా తో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపిలో చేరుతుందని చెపుతూ ఎవరెవరికి ఏ పదవులు లభిస్తాయో కూడా చెప్పేశారు. ఇది వాస్తవం కాకపోయినా సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇట్లా మాట్లాడితే ఆయన వద్ద ఏదన్నా సమాచారం నిజంగానే ఉందేమో అన్న అనుమానం కొంత అయినా కలగకపోదు కదా. వెంటనే దానికి విరుగుడుగా కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సంజయ్ బిఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనం కానుందని, అక్కడ ఎవరెవరికి ఏ పదవులు లభించనున్నాయో చెప్పారు. ఇది మొత్తానికి విషయాన్ని తేలిక చేసినా ఇంతకు ముందే చెప్పుకున్నట్టు రెండు జాతీయ పార్టీలూ బిఆర్ఎస్‌ను ఒక ఆట ఆడుకుంటున్నాయన్నది మాత్రం వాస్తవం. భారత రాష్ట్ర సమితి నిజంగానే బలహీనపడిపోయిందా, లేకపోతే ప్రధాన జాతీయ పార్టీలు రెండూ మైండ్ గేమ్ ఆడుతున్నాయా అన్న సందేహం కూడా కలగకపోదు కొందరిలో. కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ మూడోసారి అధికారంలోకి వచ్చింది. అయితే స్వతంత్రంగా బిజెపి బలం గత లోక్‌సభలో లాగా లేదు. మిత్రపక్షాల మీద ఆధారపడాల్సిన ప రిస్థితి. అందునా అస్సలే నమ్మదగని, నమ్మకూడని చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్‌ల మీద ప్రధానంగా ఆధారపడాల్సిన పరిస్థితి. ఈ విమర్శ ఆ ఇద్దరి మీద ఎందుకు ఉం దంటే వాళ్ళు ఎన్‌డిఎతో ఎన్నిసార్లు వియ్యం, ఎన్నిసార్లు క య్యం పెట్టుకున్నారో ప్రపంచానికి తెలుసు కాబట్టి. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే ఆ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి అత్యంత ఉత్సాహజనకమైన ఫలితాలు సాధించి కేంద్రంలో బలమైన కూటమి గా అవతరించింది. తెలంగాణలో అధికారాన్ని కూడా సాధించుకున్నది. 2019 ఫలితాలు లోక్‌సభ ఎన్నికల్లో మొన్న కూడా పునరావృతం అయి ఉంటే తెలంగాణలో పరిస్థితులు ఇప్పటికే చాలా భిన్నంగా ఉండేవని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. బిజెపి ముఖ్యంగా ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా జోడీకి ప్రాంతీ య పార్టీల ఉనికే నచ్చదు, వాటి అస్తిత్వం వారికి గిట్టదు అన్న ప్రచారం బలంగా ఉన్నది. ఆ ప్రచారానికి ఊతం ఇచ్చే ఘటనలు కూడా కొన్ని జరిగాయి ఈ పదేళ్ళ కాలంలో. ఇటువంటి పరిస్థితుల్లో భారత రాష్ట్ర సమితి సహజంగానే అస్తిత్వం కోసం పోరాటం చేస్తుందా చేతులెత్తేసి ఏదో ఒక జాతీయ పార్టీలో చెరిపోతుందా అన్నది చర్చ. దాదాపు ఆరు మాసాలుగా మద్యం కుంభకోణంలో నిందితురాలిగా బిఆర్ఎస్ నాయకురాలు కవిత తీహార్ జైల్‌లో ఉన్నా రు. ఆమెను బయటకు తెచ్చుకునే ప్రయత్నంలో భాగంగా ఆ పార్టీని బిజెపిలో విలీనం చేయడానికైనా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు సిద్ధంగా ఉన్నారని ప్రచారం తీవ్రంగా జరుగుతున్నది. మరో పక్క ఇప్పటికే 10 మంది శాసన సభ్యులు కాంగ్రెస్‌కు వలసపోయారు. ఇంకా కొందరు కూడా వెళ్ళే సూచనలు కనిపిస్తున్నాయి . ఈ స్థితిలో బిఆర్ఎస్ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే ఇప్పటికింకా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి నియామకం జరుపుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది . త్వరలో జరగబోయే ఒక ఆసక్తికర పరిణామం కోసమే ఈ జాప్యం అనే ప్రచారం బాగా ఉంది . ఇక కాంగ్రెస్ రేపో మాపో రాష్ట్ర అధ్యక్షుడిని నియమించుకునే కసరత్తు ఢిల్లీ లో జరుగుతున్నది. ముందే చెప్పుకున్నట్టు జాతీయ పార్టీలకు ఎవరు అధ్యక్షులుగా ఉన్నా, ఎవరు ముఖ్య మంత్రులుగా ఉ న్నా అధిష్టానం చెప్పినట్టు నడుచుకోవాల్సిందే కాబట్టి పెద్ద తేడా ఏమీ ఉండదు. ఇదిలా ఉంటే పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ తెలంగాణలో తన పార్టీ తెలుగు దేశంను బలోపేతం చేసే ప్రయత్నాల్లో ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. నిన్న శనివారం నాడు ఆయన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వచ్చి తెలంగాణలో పార్టీ పరిస్థితిని సమీక్షిస్తారని సోషల్ మీడియా కోడై కూసింది. ఆయన కూడా బిఆర్ఎస్ కన్నా చాలా ముందే తనది జాతీయ పార్టీ అని, తాను ఆ పార్టీకి జాతీయ అధ్యక్షుడిననీ, తన కుమారుడు లోకేష్ జాతీయ ప్రధాన కార్యదర్శి అని ప్రకటించుకున్నారు. అయితే ఆయన తెలంగాణ వదిలిపెట్టి 2015లో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయాక తెలంగాణలో పార్టీ దాదాపుగా మూతపడింది. పరిస్థితులూ బాగా మారా యి. తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు బలంగా తలపడే క్రమంలో తెలంగాణ అస్తిత్వం కలిగిన ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ ఏ ఉనికి కోసం పోరాడుతుంటే చంద్రబాబు వచ్చి ఏం చేస్తారు అన్నది ప్రశ్న. తెలంగాణలో ఆయన గతం లో పొత్తు పెట్టుకొని పార్టీ ఏ లేదు. 2004 దాకా బిజెపితో, 2009 లో అప్పటి టిఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలతో, 2014 లో పరోక్షంగా, 2018 లో ప్రత్యక్షంగా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు ఆయన. అన్నీ విఫలయత్నాలే కాకుండా తెలుగు దేశంతో పొత్తు పెట్టుకున్న ఆ పార్టీలన్నీ అప్పట్లో తీవ్రంగా నష్టపోయాయి. పక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్నంత మాత్రాన మళ్ళీ తెలంగాణలో చక్రం తిప్పుతానని చంద్రబాబు అనుకుంటే అది భ్రమ. గతంలో ఆయన తెలంగాణలో నియమించిన పార్టీ అధ్యక్షులు వరుసగా అధికార పక్షానికి వలసపోయిన విషయం ఆయన మరిచిపోయి ఉండరు.ఇప్పుడు జాతీయ ప్రభుత్వంలో, రాష్ట్ర ప్రభుత్వంలో తన భాగస్వామి గా ఉన్న బిజెపికి తెలంగాణలో తోడుగా ఉందామని, సాయం చేద్దామనిన ఆయఆలోచిస్తున్నారా చూడాలి. ఆ సాయాన్ని అందుకోడానికి తెలంగాణలో బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉన్నా యా, వాళ్ళకూ ఆయనతో గతానుభవాలు ఉన్నాయి కదా ఇప్పటికైతే చంద్రబాబు నాయుడు కూడా తెలంగాణలో తన పార్టీ అధ్యక్షుడి వేటలో ఉన్నారు. వెరసి తెలంగాణలో కాంగ్రె స్, బిజెపి, తెలుగుదేశం పార్టీలు అధ్యక్షుడి వేటలో ఉంటే శాశ్వత అధ్యక్షుడు ఉన్న బిఆర్ఎస్ ఆయన గైర్హాజరీతో గందరగోళంలో పడింది.

# అసలేంటీ 'హైడ్రా', ఏం చేస్తుంది.? దీని లక్ష్యం ఏంటి.?



హైడ్రా.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే చర్చ నడుస్తోంది. ఏ ఇద్దరు కలిసి కాసేపు మాట్లాడుకున్నా హైడ్రాకు సంబంధించిన ప్రస్తావన వస్తోంది. దూసుకొస్తున్న బుల్డోజర్లు, నేల మట్టమవుతోన్న భవనాలు పేపర్లలో, టీవీల్లో ఇప్పుడివే . తాజాగా నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతతో ఈ అంశం పీక్స్‌కి చేరింది. రాజకీయంగా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ అసలు ఏంటీ హైడ్రా.? దీని పని ఏంటి.? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కురుక్షేత్ర యుద్ధంతో పోల్చిన హైడ్రా అసలు లక్ష్యం ఏంటి.? లాంటి ఆసక్తికర విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

ఏంటీ హైడ్రా..

హైడ్రా అంటే 'హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్'. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల నుంచి ఇది ఏర్పాటైంది. ఒకప్పుడు చెరువులు, కుంటలతో కళకళలాడిన హైదరాబాద్ మహా నగరం నేడు కాంక్రీట్ జంగిల్‌గా మారింది. చినుకు పడితే చాలు రోడ్లు చెరువులను తలపించేలా మారుతున్నాయి. ఈ సమస్యకు ప్రధాన కారణం చెరువులను ఆక్రమించి, నాలాలాను మూసేసి నిర్మాణాలు చేపట్టడమే అని ప్రభుత్వం అంటోంది. హైదరాబాద్ వరదలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగానే హైడ్రాను ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఈ హైడ్రాను విస్తరించారు. హైడ్రాకు ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తుండగా.. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ కమిషర్‌గా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు నిర్మోహటంగా కూల్చేసే పనిలో పడింది హైడ్రా. ఇందులో భాగంగానే ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులతో పాటు ఇతర రంగాల్లో ఉన్న ప్రముఖుల నిర్మాణాలను సైతం కూల్చేశారు. ఈ కూల్చివేతలు ఇంకా కొనసాగుతాయని వెనకడగు వేసేది లేదని చెబుతున్నారు.

ఇప్పటి వరకు ఏం చేశారు..

ప్రభుత్వ లెక్కల ప్రకారం హైడ్రా ఇప్పటి వరకు 166 ఆక్రమ నిర్మాణాలపై చర్య తీసుకుంది. మొత్తం 43.54 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. వీటిలో అత్యధికంగా గాజులరామారంలోని చింతల్ చెరువు ఒడ్డున 54 నిర్మాణాలను కూల్చేశారు. ఆ తర్వాత రాజేంద్ర నగర్‌లోని భూమ్రుక్ దౌలాలో 45 నిర్మాణాలు ఉన్నాయి. ఇక హైదరాబాద్‌కు తాగు నీటిని అందిస్తున్న గండిపేట్ చుట్టూ 24, ఖాన్‌పూర్‌లో 14, చిల్కూర్ ప్రాంతంలో 10 నిర్మాణాలను అధికారులు నేలమట్టం చేశారు.

రాజకీయాలకు అతీతంగా..

సాధారణంగా ఇలాంటి అంశాలు రాజకీయంగా వివాదానికి దారి తీస్తాయని తెలిసిందే. అయితే హైడ్రా విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఎలాంటి ఒత్తిడులు వచ్చినా తగ్గేది లేదంటోంది. నిన్నటి నిన్న సీఎం రేవంత్ రెడ్డి.. అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడాన్ని కురుక్షేత్ర యుద్ధంతో పోల్చిన విషయం తెలిసిందే. గీతలో కృష్ణుడు చెప్పిన పనినే తాము చేస్తున్నామని అన్నారు. హైడ్రా చేస్తున్న పని తమ పార్టీలో కూడా కొందరికి నచ్చక పోవచ్చని కానీ చర్యలు తీసుకోవడం మాత్రం ఆగదని స్పష్టం చేసి రాజకీయంగా హీట్ పెంచారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్ఐఎం పార్టీలకు చెందిన వారి నిర్మాణాలను కూడా హైడ్రా కూల్చి వేసింది. చింతల్‌లో చెరువును స్థానిక బీఆర్ఎస్ నాయుడు ఆర్ సాయి రాజు, బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన దానం నాగేందరకు సంబంధించి నందగిరి కొండల్లో ఉన్న నిర్మాణాలను, రాజేంద్ర నగర్‌లో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌లకు సంబంధించిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు. దీంతో రాజకీయాలకు అతీతం హైడ్రా పనిచేస్తుందని చెప్పకనే చెప్పారు.

విపక్షాలు ఏముంటున్నాయి.?

హైడ్రా చర్యలు ముమ్మాటికీ రాజకీయ కక్షసాధింపు అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తాను లీజుకు తీసుకున్న జన్వాడలోని ఫామ్ హౌజ్ నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చేయండని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాంగ్రెకు చెందిన మాజీ ఎంపీ కెవిపి, గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నాయకుల అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కొందరి ఆస్తులపైనే దాడులు చేయడం ఏంటని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇక బీజేపీ విషయానికొస్తే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. అక్రమ నిర్మాణాలకు గతంలో అనుమతి ఇచ్చింది కాంగ్రెస్ కాదా అంటూ ప్రశ్నించారు. అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక మెదక్ ఎంపీ రఘునందన్.. నాగార్జున కన్వెక్షన్ సెంటర్ కూల్చడం సరైందేనని, ఇతర అక్రమ నిర్మాణాలను సైతం కూల్చేయాలన్నారు. ఇక బీజేపీలో మరో సీనియర్ లీడర్.. ఎంపీ ఈటల రాజేందర్ సైతం ఈ విషయమై స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలు పేదలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉన్నాయన్నారు. తాను అద్భుత పాలకుడినని, ఆయన నిక్కచ్చిగా ఉండే ఆఫీసర్ అని చూపించే ప్రయత్నాలు చేస్తున్నారా అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తన గుర్తింపు కోసం హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. ఇక ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సైతం హైడ్రాకు సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలు అన్నింటిని కూల్చేస్తామనడం సరికాదని అసదుద్దీన్ పేర్కొన్నారు. ఆ పరిధుల్లో ప్రైవేటు కట్టడాలతోపాటు ప్రభుత్వ నిర్మాణాలు కూడా ఉన్నాయని చెప్పారు. మరి వాటిని కూడా కూల్చేస్తారా? అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు పరిస్థితి ఏమిటీ? తొలగిస్తారా? అని అడిగారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయాన్ని కూల్చేస్తారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు జీహెచ్‌ఎంసీ ఉన్న చోట గతంలో ఓ కుంట ఉండేదని వివరించారు. ఉస్మాన్ సాగర్ వద్ద ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థ సీసీఎంబీ ఉందని, దాన్ని కూడా కూల్చేస్తారా? అని ప్రశ్నించారు. మరి హైడ్రా తన దూకుడును ఇలాగే కొనసాగిస్తుందా.? లేదా అనేది తెలియాలంటే కాలమే నిర్ణయించాలి.

# 1984 జన్మాష్టమి రోజున ఆసక్తికర సంఘటన.. మోదీ ఏం చేశారో తెలిస్తే..









దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియ జేశారు. 'దేశ ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు. జై శ్రీకృష్ణ' అని ప్రధాని మోదీ హిందీలో ట్వీట్ చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి తన యుక్త వయస్సులో సరిగ్గా 40 ఏళ్ల క్రితం శ్రీకృష్ణాష్టమి రోజున రెండు ఊర్లను ఏకంగా చేసి.. అల్లర్లను ఎలా ఆపారో ఇప్పుడు తెలుసుకుందామా. 1980ల ప్రారంభంలో ఆర్ఎస్ఎస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రచారకర్తగా చేస్తున్న జన్మాష్టమి నాటిది ఈ సంఘటన. 1984లో గుజరాత్‌లోని సబర్‌కాంత జిల్లాలోని చిన్న పట్టణం ప్రంతిజ్ మత హింసలతో కొట్టుమిట్టాడుతోంది.

ఉద్రిక్తతలు, హింసాత్మక ఘటనలతో అక్కడ నివాసముంటున్న హిందువులలో తీవ్ర భయందోళనలు చెలరేగాయి. అనేక హిందూ కుటుంబాలు అక్కడ నుంచి వలస వెళ్లిపోయారు కూడా. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పరిష్కారం కోసం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ చెంతకు చేరారు. వారి బాధలు విన్న మోదీ.. ఒక చక్కటి ప్రణాళికతో ముందుకొచ్చారు. ప్రంతిజ్ నుంచి వలస వెళ్లిన కుటుంబాలను తిరిగి రావాలని కోరారు.ప్రంతిజ్‌ను సందర్శించిన మోదీ.. సమావేశం కోసం బడి భాగోల్, నాని భాగోల్ ప్రాంతాలకు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందూ సంఘాల నాయకులు, సామాజిక సమూహాలకు చెందిన పెద్దలు, ఆధ్యాత్మిక సంస్థలు నడిపేవారిని, ప్రముఖులను పిలిచారు. వారందరితో విస్తృతంగా చర్చించి.. ఏకతాటిపైకి తీసుకురావాలని మోదీ లక్ష్యంగా పెట్టు కున్నారు. శాశ్వత పరిష్కారానికి హింస మార్గం కాదని వారికి అర్థమయ్యేలా చేసారు. అసలు పరిష్కారం ఐక్యతలోనే ఉంది. సామాజిక కార్యక్రమం ద్వారా హిందూ సమాజం ఒక్కతాటిపైకి రావాలని మోదీ ప్రతిపాదించారు. జన్మాష్టమి సమీపిస్తున్న తరుణంలో ఐక్యతను చాటుకునేందుకు దీన్ని అవకాశంగా ఉపయోగించుకోవాలని సూచించారు. నరేంద్ర మోదీ ప్రతిపాదన ఆ రెండు ప్రాంతాలవారిలో ఉత్సాహాన్ని పెంపొందించింది.



ప్రంతిజ్ నివాసితులు, వివిధ వర్గాలవారు శోభా యాత్రను నిర్వహించి జన్మాష్టమిను వైభవంగా జరిపారు. ఆ సమయంలో జన్మాష్టమి ఏర్పాట్లన్నీ కూడా మోదీ దగ్గరుండి చూసుకున్నారు. కుల, వర్గాలకు అతీతంగా హిందూ సమా జంలోని ప్రతీ ఒక్కరూ కృష్ణుడి శోభాయాత్రలో పాల్గొన్నారు. మోదీ రాకతో అల్లకల్లోలంగా ఉన్న ఆ ప్రాంతం ఒక్కసారిగా శోభాయమానంగా మారింది. హింసాకాండలకు ఐక్యత ఒకటే విరుగుడని ఆ ప్రాంతం యావత్ సమాజానికి తెలిపింది. ఇక అప్పటి నుంచి ఎలాంటి హింసాత్మక ఘటనలు ఆ ప్రాంతంలో చోటు చేసుకోలేదు. ప్రధాని మోదీ ఆ సమయంలో చేసిన ఎన్నో ప్రయత్నాలు.. ఉద్రిక్తతలను అణచివేయడమే కాకుండా ఆ ప్రాంతంలో ఆర్‌యస్‌యస్ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి సహాయపడ్డాయి.



# వామ్మో.. నార్త్ కొరియా చేతిలో సూసైడ్ డ్రోన్స్.. ఎలా పనిచేస్తాయంటే..?







నార్త్ కొరియా.. ఈ పేరు వినగానే పాలకుడు కిమ్ జోంగ్ ఉన్ గుర్తొస్తారు. ఈ దేశంలో అసలు ఏం జరుగుతుంతో ప్రపంచానికి తెలియదు. పక్కనున్న సౌత్ కొరియా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను రూపొందిస్తూ ప్రపంచమంతా వస్తువులను ఎగుమతి చేస్తుంటే నార్త్ కొరియా మాత్రం అత్యంత రహస్యంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తుంది. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో కూడా అసలు ఈ దేశంలో ఏం జరుగుతుందో ప్రపంచానికి తెలియలేదు. అయితే కేవలం యుద్ధ సన్నాహాలు, ఆయుధాల ప్రదర్శనకు సంబంధించి మాత్రం ఎప్పటికప్పుడు వివరాలను విడుదల చేస్తుందీ దేశం. ఈ క్రమంలోనే తాజాగా ఈ దేశంలో ప్రదర్శించిన కొత్త డ్రోన్స్ ప్రపంచవ్యాప్తంగా చర్చకు తెర తీసింది. 'సూసైడ్ డ్రోన్స్'ను ప్రదర్శించినట్లు ఆ దేశ మీడియా తెలిపింది. తమ దేశ మిలిటరీని బలోపేతం చేయడానికి ఈ డ్రోన్స్ ఆయధాలను తయారీని మరింత వేగవంతం చేస్తామని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ తెలిపారు. ఉత్తర కొరియాకు ధీటుగా.. తమ రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకునే లక్ష్యంతో అమెరికా, దక్షిణ కొరియా బలగాలు సంయుక్త విన్యాసాలు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రకటన రావడం గమనార్హం. రోజున నిర్వహించిన ఈ కార్యక్రమంలో %ఖ%-2 యుద్ధ ట్యాంక్ వంటి వాటిని ధ్వంసం చేయగల సామర్థ్యం ఉన్న డ్రోన్‌లు ప్రదర్శించారు. ఈ డ్రోన్‌ను ఎక్స్ షేప్‌లో ఉండే రెక్కలతో రూపొందించారు. దూరం నుంచి దాడి చేసే డ్రోన్‌లా కాకుండా.. ఈ సూసైడ్ డ్రోన్స్ నేరుగా లక్ష్యాలను క్రాష్ చేసేలా రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ%ొ% ఆధునిక యుద్ధాల్లో డ్రోన్‌ల ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని, సాధ్యమైనంత త్వరగా ఈ డ్రోన్‌లను తమ సైకికదళంలో భాగం చేస్తామని చెప్పుకొచ్చారు. నిఘా డ్రోన్స్, నీటి అడుగున ఉన్న లక్ష్యాలను ఛేధించేలా వీటిని రూపొందిచనట్లు తెలిపారు. ఉక్రెయిన్, రష్యా వివాదం అంతర్జాతీయ దృష్టిని మళ్లించడంతో, కిమ్ తన యుద్ధ సామర్థ్యాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించినట్లు నిపుణులు చెబుతున్నారు. అమెరికా, దక్షిణ కొరియా దేశాలు సైనిక విన్యాసాలు నిర్వహించిన తరుణంలో కిమ్ దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకుని ఆయుధాగారాన్ని విస్తరిస్తున్నారు. వీటిలో స్వల్ప-శ్రేణి క్షిపణులతో ఆపటు ఆర్టిలరీ వ్యవస్థలు కూడా ఉన్నాయి. అవి అణ్వాయుధ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఉత్తర కొరియా పేర్కొంది. మరి కిమ్ చేపట్టిన ఈ చర్యపై అమెరికాతో పాటు దక్షిణ కొరియా ఎలా స్పందిస్తుందో చూడాలి.

# నందివనపర్తిలో అంగరంగా వైభవంగా పోచమ్మ బోనాలు



దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక

అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు సమర్పించిన మహిళలు

ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాల గుబాళింపు బోనాలు

ప్రత్యేక ఆకర్షణలో నిలిచిన ఆడపడుచులు

యాచారం, ఆగస్టు 26 శాసనసభ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగింది. బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడేడ్ల గోవర్ధన్ రెడ్డి హాజరై పాల్గొని ఊరేగింపులో శివసత్తుల విన్యాసాలు ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు. ఈ తెల్లవారుజామున అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి తొలి బోనం సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలు, పూనకంతో శివ సత్తుల నృత్యాలతో వీది వీది తిరుగుతూ ఊరేగించారు. పోతరాజుల విన్యాసాల మధ్య యువకుల కేరింతలతో బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా ముస్తాబైన మహిళలు నెత్తిన బోనాలతో బాజభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం వేలాదిగా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురిపించి పంటలు బాగా పండించేలా చూడాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. అంటువ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో జై భీమ్





యూత్ సభ్యులు, నిర్వాహకులు కాలే యాదయ్య, బండి అలెగ్జాండర్, పెరుమండ్ల ఈశ్వరయ్య, పెరుమండ్ల బుగ్గ రాములు,గుండె రాఘవేందర్, మరాఠి గణేష్, పెరమండ్ల విక్రమ్, భూపతి రాములు , జై భీమ్ యూత్ అధ్యక్షుడు భరత్ యూత్ కార్యవర్గ సభ్యులు యువకుల సమన్వయంతో పని చేస్తూ కార్యక్రమాన్ని కి ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది యూత్ కార్యవర్గ సభ్యులు మాల సంఘం యువకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# చౌదర్పల్లిలో ఘనంగా బోనాలు



యాచారం, ఆగస్టు 26 శాసనసభ న్యూస్ ప్రతినిధి: యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో సోమవారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, శ్రీనివాస్. సాంప్రదాయ వస్త్రాలు ధరించి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు, గాదరి అంబేద్కర్, గాదరి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యవేక్షణ తప్పనిసరి

గొడ కొండ్ల పిహెచ్ సి ని పరిశీలించిన

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. పుట్ల శ్రీనివాస్.



చింతపల్లి, ఆగస్టు 26 శాసనసభ న్యూస్ ప్రతినిధి: చింతపల్లి మండలం గొడకొండ్ల వీటి నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ సోమవారం ఆసుపత్రిని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రతినిత్యం ఎంత ఒపీ అవుతుంది సిబ్బంది సరియైన సమయానికి వస్తున్నారా లేదా అనే విషయాలపై క్షుణంగా అడిగి వివరాలు సేకరించారు. అదేవిధంగా పీహెచ్సీ పరిధిలో ఎన్ని డెంగ్యూ కేసులు, నమోదయ్యాయని వాకబు చేశారు. గ్రామాల్లోని ఏఎన్ఎంలు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఏ గ్రామంలో ఎవరెవరు ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటున్నారా లేదా అని పి హెచ్ సి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు మురికి నీరు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యపై అధికారులతో ఎప్పటికీ అప్పుడు చర్చించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కేస రవి, పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గౌడ సంఘం అధ్యక్షులుగా యాచారం జంగయ్య గౌడ్



చింతపల్లి. ఆగస్టు 26 శాసనసభ న్యూస్ న్యూస్ ప్రతినిధి: చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కల్లుగీత పారిశ్రామిక సంఘాన్ని సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా యాచారం జంగయ్య గౌడ్ ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా యాచారం కాటమయ్యగౌడ్, కార్యదర్శిగా వీరమల్ల చిన్న వెంకటయ్యగౌడ్,ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్ హాజరై సంఘం ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన ప్రతిఒక్క నిరుపేద గౌడ కులస్తులకు న్యాయం జరిగే విధంగా తమ పోరాటాలను కొనసాగిద్దాం అన్నారు. ప్రతి ఒక్కరు ప్రమాద బీమాను చేసుకోవడంతో పాటు ప్రభుత్వం అందించే పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, కళ్ళు గీతకార్మిక సంఘకార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమధుసూదన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 శాసనసభ న్యూస్ ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం పొల్కంపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన పోల్కమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి. అనంతరం ఇబ్రహీంపట్నం



మున్సిపాలిటీ పరిధిలోని ముదిరాజ్ సంఘం ఆహ్వానం మేరకు సోమవారం సాయంత్రం శ్రీ పెద్దమ్మ తల్లి ని దర్శించుకుని శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా అనాజ్ పూర్ గ్రామంలో సోమవారం రాత్రి యాదవ సంఘం ఆహ్వానం మేరకు ఉట్టి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి.

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాలు

దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీ

ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు,

ప్రత్యేక ఆకర్షణలో నిలిచిన ఆడపడుచులు





కల్వకుర్తి, ఆగస్టు 26 శాసనసభ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటీలో ముదిరాజుల ఆధ్వర్యంలో ఆదివారం కట్ట మైసమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగింది. . డప్పుచప్పుళ్ల మధ్య , పూనకంతో శివ సత్తుల నృత్యాలతో వీది వీది తిరుగుతూ ఊరేగించారు. యువకుల కేరింతలతో బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా ముస్తాబైన మహిళలు నెత్తిన బోనాలతో బాజభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం వేలాదిగా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎర్రవోలు యాదయ్య గారు,మోక్తాల వెంకటయ్య గారు, తట్టిపల్లి వెంకటేష్, మొక్తాల అంజయ్య, ఎర్రవోలు రాజు, గొడుగు శ్రీశైలం, మద్దూరి శ్రీశైలం, మద్దూరి సైదులు, మద్దూరి నరేష్, ఎర్రవోలు మహేష్, ముక్తాల సాయి ముదిరాజ్ సంఘం యువకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# అదుపులోకి అనుమానాస్పద వ్యక్తులు

స్టేషన్ కు తీసుకువస్తుండగా హాజీ అనే వ్యక్తికి గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి

హాజీ మృతికి ఆదిభట్ల పోలీసులకు ఎటువంటి సంబంధం లేదంటున్న సీ ఐ.

ఆదిభట్ల, ఆగస్టు 26 శాసనసభ న్యూస్ ప్రతినిధి: ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మలగూడలో ముగ్గురు అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నారని, అదే ప్రాంతానికి చెందిన భద్రమోని మధు అనే వ్యక్తి 100కు డయల్ చేయగా ఆదిభట్ల పోలీసులు ద్విచక్ర వాహనంపై ఆ ప్రాంతానికి వెళ్లి ఆ ముగ్గురు ఎండి హాజీ43 ఆఫీస్ బాబా నగర్, సంతోష్ నగర్ హైదరాబాద్, మరొక వ్యక్తి రత్లావత్ గోవిందు 27మెస్త్రి నివాసం సైదాబాద్ హైదరాబాద్ స్వస్థలం ముదిగొండ గ్రామం దేవరకొండ మండలం నల్గొండ జిల్లా. నేనా వత్ నరేష్ 25 ఆటో డ్రైవర్ నివాసం బ్రాహ్మణపల్లి అబ్దుల్లాపూర్మెట్ మండలం స్వస్థలం మర్రిచెట్టు తండా మైనంపల్లి దేవరకొండ మండలం నల్గొండ జిల్లా అనేవారు ఈ ప్రాంతం వారు కాదని స్థానికుల ద్వారా తెలుసుకున్న పోలీసులు ఆటోలో పోలీస్ స్టేషన్ కు తీసుకు వస్తున్న క్రమంలో హాజీ అనే వ్యక్తికి గుండె నొప్పి రావడంతో తుర్కయంజాల్ పరిధిలోని మహెూనియా అనే ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. హాజీ మమరణానికి ఆదిబట్ల పోలీసుకు ఎటువంటి సంబంధం లేదని, అదిభట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై గతంలో హాజీ గుండెకు రెండు స్టంట్ లు వేయడం జరిగిందని, మృతుని సొంత అన్న మహమ్మద్ ఉస్మాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, భద్ర మోని మధు ఫిర్యాదు తో అనుమానాస్పద వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అదిభట్ల సీఐ తెలిపారు.

## తెలంగాణలో సీజనల్ వ్యాధులపై కీలక డేటా విడుదల

జనవరి 1 నుంచి ఆగస్ట్ 25 వరకు 5,372 కేసులు నమోదు

హైదరాబాద్‌లో 1,852 హైరిస్క్ డెంగ్యూ కేసులు నమోదు

152 చికెన్ గున్యా, 191 మలేరియా కేసులు నమోదైనట్లు వెల్లడి




తెలంగాణలో సీజనల్ వ్యాధులపై హెల్త్ డిపార్టుమెంట్ కీలక డేటాను విడుదల చేసింది. ఈ క్యాలెండర్ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన డెంగ్యూ కేసు వివరాలను వెల్లడించింది. జనవరి 1వ తేదీ నుంచి నిన్న... ఆగస్ట్ 25 వరకు 5,372 కేసులు నమోదైనట్లు తెలిపింది. ఇందులో హైరిస్క్ డెంగ్యూ కేసులు కూడా ఉన్నట్లు తెలిపింది. హైరిస్క్ డెంగ్యూ కేసులు హైదరాబాద్‌లో 1,852, సూర్యాపేటలో 471, మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 426, ఖమ్మంలో 375, నల్గొండలో 315, నిజామాబాద్‌లో 286, రంగారెడ్డిలో 232, జగిత్యాలలో 185, సంగారెడ్డిలో 160, వరంగల్‌లో 110 డెంగ్యూ కేసులు నమోదైనట్లు వెల్లడించింది. తెలంగాణలో చికెన్ గున్యా కేసులు 152, మలేరియా కేసులు 191 నమోదైనట్లు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహించగా 1.42 కోట్లకు పైగా ఇళ్లను వైద్య బృందం సందర్శించింది. ఈ సర్వేలో 2.65 లక్షల మందికి పైగా జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు.

# అక్రమార్కులను హడలెత్తిస్తున్న హైడ్రా.. రాయదుర్గంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత..





హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. అవతలి అక్రమార్కుడు వీఐపీ అయినా వీవీఐపీ అయినా డోంట్ కేర్ అంటూ ముందుకెళ్తోంది. శనివారం మాదాపూర్ లోని ఎన్ కన్వెన్షన్ లో తుమ్మిడికుంట చెరువు అక్రమించి నిర్మించిన నిర్మాణాలను హైడ్రో నేలమట్టం చేసింది. తాజాగా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం ఏరియాలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేసింది. సోమవారం తెల్లవారుజామున భారీ ఎత్తున బుల్డోజర్లు ఆ ప్రాంతానికి వెళ్లిన అధికారులు కూల్చివేతలు చేపట్టారు. రాయదుర్గం సర్వే నెంబర్ 3, 4, 5 మొత్తం ప్రభుత్వం స్థలం ఉంది. అందులో అక్రమంగా కొందరు శాశ్వత నిర్మాణాలు నిర్మించారు. వీటిపై హైడ్రాకు ఫిర్యాదులు వెళ్లాయి. అక్రమంగా నిర్మించిన ఇళ్లను నేలమట్టం చేశారు. అయితే స్థానికులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అయితే పోలీసులు వారికి సర్దిచెప్పడంతో నిర్మాణాలు కూల్చి వేశారు. రాయదుర్గం పరిధిలోని సర్వే నెంబర్లు 3, 4, 5 భూముల్లోని అన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. హైడ్రా ఇప్పటి వరకు 18 చోట్ల చెరువులు, పార్కు స్థలాల్లోని అక్రమ నిర్మాణాలను కూల్చేశారు. దాదాపు 43.94 ఎకరాలు చెరువు భూములను రక్షించారు. అయితే హైడ్రా కూల్చేసిన అక్రమ నిర్మాణాల్లో ఎంఐఎం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పలు పార్టీల నాయకుల నిర్మాణాలు ఉన్నట్లు తెలిసింది. హైదరాబాద్ లోని అక్రమ నిర్మాణాలకు సంబంధించి హైడ్రాకు భారీగా ఫిర్యాదులు వస్తున్నాయి. చాలా మంది హైడ్రాను అభినందిస్తూ.. తమ ప్రాంతాల్లో కూడా అక్రమ నిర్మాణాలు ఉన్నాయి.. వాటిని కూల్చివేయాలని కోరుతున్నారు. కొందరరైతే మ్యాప్ తో సహా ఎక్స్ లో పోస్ట్ చేస్తున్నారు.

# బీజేపీ లిస్టులో బిగ్ ట్విస్ట్ - విత్ డ్రా..!!



బీజేపీ నాయకత్వం జమ్ము కాశ్మీర్ ఎన్నికల పై తర్జన భర్జన పడుతోంది. ఈ సారి అక్కడ గెలుపు బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారుతోంది. 370 రద్దు తరువాత ఆ రాష్ట్రంలో బలం పెరిగిందని బీజేపీ అంచనా వేస్తోంది. పదేళ్ల కాలం తరువాత జరుగుతున్న ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తోంది. అందులో భాగంగా ఈ ఎన్నికల కోసం 44 మందితో జాబితా ప్రకటించిన బీజేపీ కొద్ది క్షణాల్లో ఆ జాబితాను ఉప సంహరించుకుంది. మార్పులతో కొత్త జాబితా ప్రకటిస్తామని వెల్లడించింది. జమ్ము కాశ్మీర్ లో ఎన్నికల్లో బీజేపీ ఆచి తూచి అడుగు వేస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పొత్తులు ఖరారు చేసుకుంది. ఎలాగైనా బీజేపీని అడ్డుకోవాలని భావిస్తున్న హస్తం పార్టీ నేషనల్ కాన్ఫిరెన్స్ తో పొత్తుపైన ఒక నిర్ణయానికి వచ్చాయి. తమ ప్రతిపాదనలకు అంగీకరిస్తే కూటమికి సహరించే అంశం పరిశీలిస్తామని పీడీపీ ప్రకటించింది. ఈ సమయంలోనే బీజేపీ అలర్ట్ అయింది. బీజేపీ తమ పార్టీ నుంచి రామ్ మాధవ్, కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జిలుగా ప్రకటించింది. వరుస సమావేశాల తరువాత బీజేపీ 44 అభ్యర్థులతో కూడిన తాజాగా తొలి జాబితాను విడుదల చేసింది. మూడు విడతలుగా జరిగిన సమావేశాల్లో ఖరారు చేసిన అభ్యర్దులతో బీజేపీ జాబితా విడుదల చేసింది. కానీ, లిస్టు ప్రకటన తరువాత పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో క్షణాల వ్యవధిలోనే ఆ జాబితాను విత్ డ్రా చేసుకుంటున్నట్లు పార్టీ ప్రకటించింది. మార్పులతో త్వరలోనే జాబితాను ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ జాబితాలో మాజీ ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్‌కు టికెట్ దక్కలేదు. కొన్ని స్థానాల్లో అభ్యర్దుల మార్పు ఖాయంగా కనిపిస్తోంది. మొత్తం 90 స్థానాలున్న జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి కేంద్రసంఘం ఎన్నికల ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ పోలింగ్ సెప్టెంబర్ 18న, మిగతా రెండు రౌండ్లు సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరగనున్నాయి. ఆగస్టు 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. అటు ఆప్ సైతం తమ పార్టీ పోటీ చేసే స్థానాలకు అభ్యర్దులను ఖరారు చేస్తోంది. దీంతో, కాంగ్రెస్ తో పొత్తుల అంశం క్లారిటీ వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎన్నికల్లో ఎవరు ఎవరితో తల బడతారనేది స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# రష్యాలో పెను విధ్వంసం : న్యూయార్క్ అల్‌ఖైదా తరహా అటాక్: భయానకం



: రష్యా-ఉక్రెయిన్ మధ్య నెలల తరబడి హోరాహోరీగా యుద్ధం కొనసాగుతోంది. దీనికి విరామం అనేది ఉండట్లేదు. గత ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన ఆరంభమైన నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. రష్యా దాడుల్లో ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలోని పలు నగరాలు ధ్వంసం అయ్యాయి. పలువురు ప్రాణాలు కోల్పోయారు. అదే స్థాయిలో ఆస్తినష్టం సంభవించింది. అయినప్పటికీ ఏ దేశం కూడా వెనక్కి తగ్గట్లేదు. ఢీ అంటే ఢీ అంటోన్నాయి. ఇన్ని రోజులుగా సాగుతున్న ఈ యుద్ధం వల్ల ఇప్పటికే ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలోని పలు నగరాలు నేలమట్టం అయ్యాయి. వాటిని రష్యా సైనిక బలగాలు తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. మరియోపోల్, మెలిటొపోల్, క్రిమియా, డాన్‌బాస్, డొనెట్స్క్, లుహాన్స్క్, ఖేర్సన్, సుమి, ఒడెస్సా, చెర్న్‌హీవ్.. వంటి నగరాలను రష్యా సైనిక బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సరిహద్దుల నుంచి కొన్ని కిలోమీటర్ల వరకు చొచ్చుకెళ్లాయి. అటు ఉక్రెయిన్ బలగాలు రష్యా సైన్యాన్ని అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రతిఘటిస్తోన్నాయి. రాజధాని కీవ్‌ను రష్యా సైనికులు చుట్టుముట్టినప్పటికీ.. అంత తేలిగ్గా లొంగట్లేదు. రాజధానిని ఆ దేశ సైన్యం కాపాడుకోగలిగింది. అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, బ్రిటన్ వంటి దేశాలు సమకూర్చుతోన్న యుద్ధ సామాగ్రితో రష్యా సైన్యం దూకుడును అడ్డుకుంటోంది ఉక్రెయిన్. మరోవంక యుద్ధాన్ని నివారించడానికి భారత్ సహా వివిధ దేశాలు తమవంతు ప్రయత్నాలు సాగిస్తోన్నాయి. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే ఉక్రెయిన్‌లో పర్యటించారు. ఆ దేశాధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో ముఖాముఖి సమావేశం అయ్యారు. శాంతి చర్చలను ప్రతిపాదించారు. మరోవంక- ఉక్రెయిన్ తన దూకుడును పెంచింది. రష్యాలోని నగరాలపై దాడులకు దిగింది. సరిహద్దులకు సమీపంలో ఉన్న సొరొటొవ్ నగరంపై దాడికి పాల్పడింది. ఈ నగరంలో 38 అంతస్తుల అతి ఎత్తయిన వోల్గా స్కై అపార్ట్‌మెంట్‌పై అన్ మ్యాన్డ్ సూసైడ్ డ్రోన్‌ను ప్రయోగించింది. అపార్ట్‌మెంట్‌ను ఢీ కొట్టిన ఘటనలో భారీగా నష్టం సంభవించింది. దీనికి సంబంధించిన వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనలో భారీ నష్టం సంభవించింది. అమెరికా న్యూయార్క్‌లో గల డబ్ల్యూటీసీ టవర్లపై అల్‌ఖైదా ఉగ్రవాదులు రెండు విమానాలతో దాడికి పాల్పడిన ఉదంతాన్ని గుర్తు చేసింది. ఈ దాడిని సొరొటొవ్ గవర్నర్ ధృవీకరించారు.

# జైలులో హీరో దర్శన్‌కు రాచ మర్యాదలు.. సీఎం సిద్ధరామయ్య సీరియస్.. కీలక ఆదేశాలు



అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో సుమారు రెండు నెలలుగా జైలులో ఉంటున్నాడు కన్నడ స్టార్ హీరో. పరప్పన అగ్రహారం జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటున్న ఈ హీరోను చూసి చాలా మంది అభిమానులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. బయట లగ్జరీ లైఫ్ గడిపిన తమ హీరో జైలులో మగ్గిపోతున్నాడంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఇదంతా అబద్ధమని అర్థమై పోయింద. జైలులో హీరో దర్శన్ కు వీవీఐపీ ట్రీట్ మెంట్ అందుతుందని తెలుస్తోంది. సెంట్రల్ జైలులో అతను రాజ భోగాలు అందుకున్నట్లు స్పష్టమవుతోంది. జైలు ఆవరణలో దర్శన్ ఇతర రౌడీ షీటర్లతో కూర్చుని కులాసాగా కాఫీ తాగుతూ, సిగరెట్ ఊదుతూ కబుర్లు చెప్పుకుంటున్న ఫోటో వైరల్‌గా మారింది. దీంతో పాటు వీడియో కాల్‌లో కూడా మాట్లాడిన వీడియో కూడా బయటకు వచ్చింది. దీంతో జైలు అధికారులు, ప్రభుత్వం తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం గురించి తెలుసుకున్న సీఎం సిద్ధరామయ్య సదరు జైలు సిబ్బంది, ఉన్నతాధికారులప తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబధించి డీజీ అండ్ ఐజీపీ అలోక్ మోహన్ నుంచి సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి బాధ్యులైన వారిపై కఠిన చర్యలకు ఆదేశించారు. అలాగే దర్శన్ తదితరులను వెంటనే వేరే జైళ్లకు తరలించాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను ఆదేశించారు. దీనిపై సీఎం సిద్ధరామయ్య ట్వీట్ చేస్తూ, 'నటుడు దర్శన్‌తో పాటు మరికొందరికి పరప్పన అగ్రహార జైలులో రాచ మర్యాదలు కల్పించిన విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తోంది. బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయాలని సూచించాను. దర్శన్‌తోపాటు మరికొందరిని తక్షణమే వివిధ జైళ్లకు తరలించాలని, జైలును సందర్శించి కేసుపై పూర్తి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించాను' అని ఆయన ట్వీట్ చేశారు. కాగా దర్శన్ ను సోమవారం (ఆగస్టు 26) సాయంత్రం మరో జైలుకు తరలించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఇదే విషయంలో ఏడుగురు జైలు అధికారులను సస్పెండ్ చేస్తూ కేంద్ర హోంమంత్రి పరమేశ్వర్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించి విచారణకు కూడా ఆదేశించారు. ఇందులో ఉన్నత అధికారుల ప్రమేయం తేలితే వారిని కూడా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

# వంగలపూడి అనిత పాయకరావుపేట ఎమ్మెల్యే.. హోం మంత్రి కాదు!



అమరావతి: ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పైన వైఎస్ఆర్సీపి మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వంగలపూడి అనిత హోం మంత్రిగా తన బాధ్యతల నిర్వహణలో విఫలమయ్యారని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో ఎన్నో దారుణాలు జరుగుతుంటే ఏనాడైనా హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారా అంటూ ప్రశ్నించారు.

వంగలపూడి అనిత ను టార్గెట్ చేసిన వరుదు కళ్యాణి

నేడు విశాఖలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి హోం మంత్రి వంగలపూడి అనిత ఎప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అంతకుమించి ఆమె మరే పని చేయడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో హత్యలు, దాడులు జరుగుతున్నాయని, అయినా వాటిపైన ఆమె స్పందించడం లేదని నిప్పులు చెరిగారు.

అనిత ఓ అసమర్థ హోం మంత్రి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫ్యాక్టరీలలో అగ్ని ప్రమాదాల ఘటనలు జరుగుతున్న ఆమెకు పట్టింపు లేదని విమర్శించారు.. రాష్ట్రంలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే ఏనాడైనా అనిత స్పందించారా అంటూ నిలదీశారు. అనకాపల్లి సినర్జీస్ ప్రమాదంలో సహాయక చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని వరుదు కళ్యాణి మండిపడ్డారు. వంగలపూడి అనిత భాష చూసి ప్రజలు సిగ్గుపడుతున్నారని అనిత ఓ అసమర్థ హోం మంత్రి అంటూ వరుదు కళ్యాణి ఆరోపించారు.

పేపర్లకు ఉన్న విలువ కార్మికుల ప్రాణాలకు లేదా

హోం మంత్రి కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు .మదనపల్లిలో పేపర్లు తగలబెడితే హెలికాప్టర్ పంపారని ఇక ఉత్తరాంధ్ర ప్రజల ప్రాణాల కోసం ఒక హెలికాప్టర్ కూడా పంపలేదని వరుదు కళ్యాణి పేర్కొన్నారు. పేపర్లకు ఉన్న విలువ కార్మికుల ప్రాణాలకు లేవా అంటూ ఆమె ప్రశ్నించారు.


సన్మానాల మీద ఉండే శ్రద్ధ సమస్యలపై లేదు

వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిట్టడం తప్ప మరి ఏమి పని లేనట్టు అనిత ప్రవర్తన ఉందని పేర్కొన్న వరుదు కళ్యాణి ఇప్పటికైనా జగన్ పై విమర్శలను పక్కనపెట్టి అగ్ని ప్రమాదాల నివారణ పై దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు. వంగలపూడి అనితకు సన్మానాలు మీద ఉండే శ్రద్ధ సమస్యల మీద లేదని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు. వంగలపూడి అనిత నోటికొచ్చినట్టు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని వరుదు కళ్యాణి పేర్కొన్నారు.

వంగలపూడి అనిత పాయకరావుపేట ఎమ్మెల్యే అంటూ టార్గెట్

వంగలపూడి అనిత పాయకరావు పేట ఎమ్మెల్యే అని, ఆమె హోమ్ మినిస్టర్ గా బాధ్యతలు నిర్వర్తించడం లేదు కాబట్టి ఇకపై ఆమెను అలా సంబోధిస్తామని వరుదు కళ్యాణి సెటైర్లు వేశారు. ఇక వంగలపూడి అనిత జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి పులివెందుల ఎమ్మెల్యే అంటూ సంబోధిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా వరుదు కళ్యాణి వంగలపూడి అనిత ను టార్గెట్ చేసి మాటకు మాట సమాధానం చెప్పారు.

# రోదసిలో సునీత విలియమ్స్,ను వెంటాడుతున్న కష్టాలు..అతిపెద్ద ఆరోగ్య సమస్య ఇదే..!!



ఢిల్లీ :జూన్ నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకు భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు చేరుకున్నారు. 8 రోజుల తర్వాత వారు భూమికి చేరుకోవాల్సి ఉన్నప్పటికీ వారిని గమ్యం చేర్చే వ్యోమనౌక బోయింగ్ స్టార్‌లైనర్‌లో కొన్ని సమస్యలు తలెత్తడంతో వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇక వచ్చే ఏడాది ఎలన్ మస్క్ సంస్థకు చెందిన ఎక్స్ వ్యోమనౌకలో వారు భూమికి చేరుకుంటారు. ఇదిలా ఉంటే అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితి ఏంటనేది ఇప్పుడు సర్వత్ర చర్చ జరుగుతోంది.

స్పేస్ అనేమియా ఏంటి..?


జూన్ నెలలో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న వ్యోమగాములు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్‌ల ఆరోగ్య పరిస్థితి పై ఆందోళన నెలకొంది. ఇంకా కొన్ని నెలల పాటు అంతరిక్ష కేంద్రంలోనే ఉండాల్సి ఉండటంతో వారు స్పేస్ అనేమియా బారిన పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంతీ స్పేస్ అనేమియా అంటే ఏంటో తెలుసుకుందాం. వ్యోమగాములు అంతరిక్షంలో ఎక్కువ రోజులు ఉన్నసమయంలో వారి శరీరంలో ఉండే ఎర్ర రక్త కణాలు సంఖ్య క్రమంగా తగ్గిపోతాయి. ఈ పరిస్థితినే మెడికల్ పరిభాషలో స్పేస్ అనేమియా అని పిలుస్తారు. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి ఉండదు కనుక ఎర్ర రక్త కణాలను శరీరం వేగంగా ధ్వంసం చేస్తుంది. అంతరిక్షంలో అతి తక్కువ స్థాయిలో గురుత్వాకర్షణ శక్తి ఉన్నప్పటికీ ఎర్ర రక్త కణాలను వేగవంతంగా ఉత్పత్తి చేసే సామర్థ్యం శరీరానికి ఉండదు.

తగ్గనున్న ఎర్ర రక్త కణాలు

సాధారణంగా భూమిపై అయితే మానవ శరీరం ప్రతి సెకనుకు 2 మిలయన్ల ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయడంతో పాటు ధ్వంసం కూడా చేసే కెపాసిటి ఉంటుంది.ఇప్పుడు దాదాపుగా 6 నెలల సమయం వ్యోమగాములు అంతరిక్షంలో గడపాల్సి రావడంతో వారి శరీరంలో సెకనుకు 3 మిలియన్ల ఎర్ర రక్త కణాలు ధ్వంసం అవుతున్నట్లు నేచర్ మెడిసిన్ అనే సంస్థ చేసిన ఒక స్టడీ ద్వారా వెల్లడైంది. అంటే వారు అంతరిక్షంలోకి వెళ్లక ముందు అంతరిక్షంలోకి వెళ్లాక పోల్చితే ఇది 54శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అయితే వ్యోమగామి అంతరిక్షంలోకి ఎంట్రీ ఇవ్వగానే ఎర్ర రక్త కణాలు తగ్గే ప్రక్రియ ప్రారంభం అవుతుందని నాసా ఒక నివేదికలో పేర్కొంది. ఎర్ర కణాలను ధ్వంసం చేయడం ద్వారా అప్పటికే తక్కువ స్థాయిలో ఉన్న ఆక్సిజన్‌కు శరీరం అడ్జస్ట్ అవుతుందని నాసా వివరించింది.

శరీరంలో మార్పులు

ఇక శరీరంలో ఎర్ర రక్త కణాలు తగ్గడం వల్ల వ్యోమగాములు బలహీనపడటం, ఎర్ర రక్త కణాలు లేకపోవడంతో అనేమియాకు గురికావడం దీంతో వారు చేయాల్సిన పనులలో వేగం తగ్గడం, నీరసించిపోవడం వంటివి జరుగుతాయి. ఎర్ర రక్త కణాలు తగ్గిపోవడానికి కారణం వ్యోమగామి తొలిసారిగా అంతరిక్షంలోకి అడుగుపెట్టినప్పుడు శరీరంలోని ఫ్లూయిడ్లలో మార్పు రావడంతో రక్తం కూడా తగ్గిపోతుందని దీనిపై పరిశోధన చేసిన పరిశోధకులు తొలుత భావించారు. కానీ ఇది తప్పని తేలింది. వ్యోమగామి అంతరిక్షంలో ఉన్నంత కాలం ఎర్ర రక్త కణాలు క్రమంగా తగ్గిపోతాయని వారు ధృవీకరించారు. ఈ ప్రక్రియనే హెమాలిసిస్ అని పిలుస్తారని యూనివర్శిటీ ఆఫ్ ఒట్టావాకు చెందిన పరిశోధకుడు గై ట్రూడెల్ చెప్పారు. రక్త కణాలు ధ్వంసం అవడం వ్యోమగామి భూమికి చేరిన తర్వాత కూడా కొన్ని రోజులు జరు గ ు త ు ం ద ని వెల్లడించారు.





భూమికి చేరిన తర్వాత కూడా..

ఇక రక్త కణాలు తిరిగి పెద్ద సంఖ్యలో ఉత్పత్తి కావాలంటే వ్యోమగాములు మంచి పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. వీటన్నిటినీ చాలా జాగ్రత్తగా పరిశీలిస్తే అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎర్ర రక్త కణాలపై నియంత్రణ కోల్పోతే ఈ ప్రభావం వ్యోమగామి యొక్క ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. అంతేకాదు ఇప్పుడు వారి ఆరోగ్యం పట్ల కచ్చితంగా శ్రద్ధ చూపాలని వారు సూచిస్తున్నారు. వారికి మంచి పోషకాహారం అందించే వ్యూహాన్ని అమలు చేయాలని చెబుతున్నారు.ఇక భూమిపైకి వ్యోమగాములు చేరగానే స్పేస్ అనేమియా ఇంకా వారిని వెంటాడుతూనే ఉంటుందని చెప్పారు.

సునీత పరిస్థితి ఎలా ఉంది..?

ఇక సునీతా విలియమ్స్ విషయానికొస్తే... ఆమె ఎముకలు బలహీన పడటం,కండరాల బలహీనత,గుండె శ్వాస సంబంధిత సమస్యలు కంటి చూపు సమస్యలు వస్తాయని గురుగ్రామ్‌లోని ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ డైరెక్టర్ మరియు చీఫ్ బీఎంటీ డాక్టర్ రాహుల్ భార్గవ వివరించారు. రోదసిలో ఉండే సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తికి శరీరం అలవాటు పడిపోవడం వల్ల రక్తపోటు, గుండె పనితీరులో మార్పులు చోటు చేసుకుంటాయని చెప్పారు. దీంతో భూమికి చేరుకోగానే గుండె శ్వాస సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. కొందరు వ్యోమగాములు కంటి చూపు సమస్యల గురించి ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. అయితే దీనికి గల కారణాలను మరింత లోతుగా విశ్లేషించే పనిలో పరిశోధకులు ఉన్నారు. ఈ సమస్యల నుంచి బయటపడేందుకు కొన్ని వారాల సమయం తీసుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ఇది వ్యోమగాములు రోదసిలో ఎంత కాలం ఉన్నారనే దానిపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఇక స్పేస్ అనేమియాతో వ్యోమగాములు దీర్ఘకాలంలో ఇంకా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందో అనే అంశంపై లోతుగా స్టడీ చేస్తున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. ఇక త్వరలోనే అంగారకుడిపైకి మానవుడిని పంపాలన్న యోచన చేస్తున్న నాసా దీనిపై మరింత అవగాహన తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

# కడప సెంట్రల్ జైల్ పై శ్రద్ధ పెట్టిన చంద్రబాబు, వివేకా హత్య కేసు నిందితులకు షాక్





అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్ సొంత జిల్లా కడపలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకి చంద్రబాబు ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ పై చంద్రబాబు ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. వైసీపీ నాయకులతో చట్టాపట్టాలు వేసుకుని తిరిగిన కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ ను నెల్లూరు సెంట్రల్ జైలుకు బదిలీ చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. నెల్లూరు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న రాజేశ్వరరావును కడప సెంట్రల్ జైలు సూపరింటెండెట్ గా నియమిస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఆదేశాలు చేసింది. గత రెండున్నర సంవత్సరాలుగా కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ప్రకాష్ వైసీపీ నాయకులు ఆదేశాల మేరకు పని చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వైఎస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో అరెస్టు అయ్యి కడప సెంట్రల్ జైల్లో ఉన్న నిందితులకు సకల మర్యాదలు చేశారని సూపరింటెండెంట్ ప్రకాష్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.వైఎస్ వివేకానందరెడ్డి రెడ్డి హత్య కేసులో అరెస్ట్ అయిన శివశంకర్ రెడ్డి అదే కడప సెంట్రల్ జైల్లో ఉన్నాడు. కడప సెంట్రల్ జైలులో ఉన్న శివశంకర్ రెడ్డికి రాచమర్యాదలు చేయడానికి కొందరు నేరస్థులని ఆయన ఉండే బ్యారెక్ పక్కనే ఉన్న మరో బ్యారెక్ లో పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. పక్క బ్యారెక్ లో ఉంటున్న కొందరు నేరస్తులతో కాలం గడుపుతున్న శివశంకర్ రెడ్డి వారితో రాచమర్యాలు చేయించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి ఎప్పుడంటే అప్పుడు కడప సెంట్రల్ జైలుకు దర్జాగా వెళ్లి తండ్రితో మాట్లాడుతూ వస్తున్నాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ అధికారులకు కడప సెంట్రల్ జైలులో అప్పటి సూపరింటెండెంట్ ప్రకాష్ చేస్తున్న అక్రమాల గురించి తెలిసినా వైసీపీ ప్రభుత్వం ఒత్తిడితో ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్ట్ గా వం వచ్చిన తర్వాత సుమారు రెండు నెలలపాటు కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంప్రకాష్ పని చేశారు. ప్రకాష్ మీద పదేపదే ఆరోపణలు రావడంతో ఆయన్ను నెల్లూరు సెంట్రల్ జైలు కి బదిలీ చేశారు. ప్రకాష్ బదిలీ కావడంతో మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ కడప సెంట్రల్ జైల్లో ఉన్న శివశంకర్ రెడ్డితోపాటు కొందరు నేరస్తులు వారు పొందుతున్న సకలసౌకర్యాలకు చెక్ పడిందని సమాచారం. మొత్తం మీద కడప సెంట్రల్ జైల్లో చక్రం తిప్పిన సూపరింటెండెంట్ ప్రకాష్ పై బదిలీ వేటుపడటంతో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు షాక్ అయ్యారు.

## జమ్మూ బీజేపీలో గందరగోళం..

### తొలి జాబితాపై తీవ్ర అసంతృప్తి.. గంటల్లోనే సవరణ!



**న్యూఢిల్లీ,:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల తొలి జాబితాను సోమవారం బీజేపీ విడుదల చేసింది. అయితే.. నాటకీయ పరిణామాల మధ్య ఈ జాబితాను ఉపసంహరించుకుంది. కొన్ని గంటల తర్వాత సవరించిన జాబితాను మళ్లీ విడుదల చేసింది. ఈ జాబితాలో తొలి దశ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఆ తర్వాత జమ్మూకశ్మీర్‌లో బీజేపీలో అంతర్గత విభేదాలు తెరపైకి వచ్చాయి. జమ్మూలో బీజేపీ సీనియర్ నేత ఒమీ ఖజురియా మద్దతుదారులు తమ నేతకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆగ్రహించిన కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రైనా కార్యాలయాన్ని చుట్టుముట్టారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తన క్యాబిన్‌కే పరిమితమై బయట సెక్యూరిటీ సిబ్బందిని మోహరించాల్సిన పరిస్థితి నెలకొంది. రవీంద్ర రైనా కార్యాలయం వెలుపల నిరసన తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. బీజేపీకి కష్టపడి పనిచేసే వారు లేరా అని ప్రశ్నించారు. ఎవరి నమ్మకంతో కిష్త్వార్ సీటును వేరే వాళ్లకు కేటాయించారని మండిపడ్డారు. ఈ సీటును బీజేపీ కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారు? అంటూ ఓమీ ఖజురియాకు మద్దతుగా నినాదాలు చేశారు. నిజానికి.. ఒమి ఖజురియా జమ్మూలో సీనియర్ బీజేపీ నాయకుడు కాబట్టి జమ్మూ నార్త్ స్థానం నుంచి తనకు సీటు వస్తుందని ఆశించారు. నేడు ఉదయం విడుదల చేసిన బీజేపీ జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో మద్దతుదారులు పార్టీ కార్యాలయానికి చేరుకుని రచ్చ సృష్టించారు.అయితే బీజేపీతన తొలిజాబితానుఉపసంహరించుకునిఆతర్వాత కొత్తజాబితానువిడుదల చేసింది.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ..



హైదరాబాద్, : ఎల్బి స్టేడియంలో ఆగస్టు 29 రోజున జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ సలహాదారుడు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ ,ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే పోస్టర్ ను, టీ షర్ట్ ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆగష్టు 29 న ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా స్పోర్ట్స్ డే లో భాగంగా పోస్టర్, లోగోఆవిష్కరించడం జరిగింది. ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన అని తెలిపారు. ఇటీవల కొరియా దేశం వెళ్ళినప్పుడు అక్కడ క్రీడా సంస్థలు క్రీడాకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన తరువాత, తెలంగాణ లో కూడా స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల నుండి తెలంగాణ లో ప్రజా పాలన లో క్రీడాకారులను వారి నైపుణ్యాలను బయటకు తెచ్చివిధంగా ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. అందులో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. రాష్ట్రం భవిష్యత్ లో క్రీడా రంగంలో నంబర్ వన్ గా ఉండాలి. క్రీడా రంగంలో భవిష్యత్ లో పాఠశాల దశ నుండి క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని ప్రయత్నంలో భాగంగా క్రీడా దినోత్సవం ఘనంగా జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రులు , ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని.. 29 నాడు గచ్చిబౌలి స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాల వేస్తారని తెలిపారు. అన్ని జిల్లాల్లో క్రీడా దినోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని., ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసిన తల్లిదండ్రుల స్పందన ముఖ్యం పిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు.. శివసేన రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అయ్యారని.. స్పోర్ట్స్ కోసం పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు జరుగుతుందని.. కరీంనగర్ లో కూడా స్పోర్ట్స్ స్కూల్ ఉందని., స్పోర్ట్స్ కార్యక్రమానికి తెలంగాణ సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

## 140 కోట్ల మందికి ఆరు పతకాలే వచ్చాయి..!



హైదరాబాద్, : విద్యకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తామని తెలిపారు. ఈ ఏడాదిలోనే 100 నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఒక్కో పాఠశాలకు రూ.100 నుంచి రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం గురుకులాల పేరుతో ద్యావ్యవస్థను నాశనం చేసిందన్నారు. వచ్చే 10 నుంచి 15 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్శిటీలకు వీసీలను నియమిస్తామని స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించిన 135 మంది అభ్యర్థులకు సచివాలయంలో రాజీవ్ గాంధీ సివిల్ అభయ హస్తం కింద ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను అందించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా రేవంత్ తెలిపారు.నిరుద్యోగులు,యువత ప్రతిపక్షాలు చేసే కుట్రలో భాగం కావొద్దని కోరారు. గత పదేళ్లలో పరీక్షల కోసం నిరుద్యోగులు,దీక్షలు ధర్నాలు చేశారని.. తాము నియమాకాలు చేపడుతుంటే వాయిదా వేయాలంటున్నారను గుర్తు చేశారు. క్రీడాల్లో కూడా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత్ ఒలింపిక్స్ లో ఆరు పతకాలే వచ్చాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే యంగ్ ఇండియా స్కిల్ వర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. స్కిల్ వర్శిటీకి ఆనంద్ మహింద్రాను ఛైర్మన్ గా నియమించినట్లు గుర్తు చేశారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం మమత బెనర్జీ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు



కోల్‌కతా: ఆర్‌జీకార్ ఆస్పత్రి ఉదంతం పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చుట్టు ఉచ్చు బిగుస్తుంది. వైద్యురాలిపై జరిగిన దారుణానికి బాధ్యత వహిస్తూ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలనే డిమాండ్లు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఇప్పటికే ప్రజలు, వైద్యులు, న్యాయవాదులు చేస్తున్న డిమాండ్లు పెరిగిపోతున్నాయి. తాజాగా ప్రతిపక్షాలు సైతం దీదీ రాజీనామాకు పట్టుబడుతున్నాయి. ఆ డిమాండ్‌పై టీఎంసీ నేతలు బీజేపీది పితృస్వామ్య పాలన అంటూ ఎద్దేవా చేస్తున్నారు. దీదీకి మద్దతుగా నిలుస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దారుణాలు జరిగినప్పుడు ఇలాంటి డిమాండ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. ‘ బీజేపీ నేతలు ముఖ్య మంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో చాలా దారుణాలే జరిగాయి. కానీ పశ్చిమబెంగాల్ సీఎంగా ఉన్న మమతా బెనర్జీనే ఎందుకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు’ అని పశ్చిమ బెంగాల్ మంత్రి చంద్రిమా భట్టాచార్య ప్రశ్నించారు. బీజేపీదీ పితృస్వామ్య పాలన ఇలాగే ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కల్లోలం సృష్టించేందుకు బీజేపీ-ఏబీవీపీ పన్నాగం పన్నాయి. పోలీసు యూనిఫాంలో ఉన్న అనుమానితులు కాల్పులు జరిపేందుకు కుట్రపన్నారు. పరీక్షల సమయంలో ఇలాంటి ఆందోళనలు చేయమంటే చేస్తారా? అని భట్టాచార్య ప్రశ్నించారు. రాబందు రాజకీయాలతో రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం జరుగుతుంది’ అని భట్టాచార్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే టీఎంసీ నేతల వ్యాఖ్యల్ని బీజేపీ స్పందించింది. ర్యాలీలో ఎటువంటి ప్రమేయం లేదని ఖండించింది. తమ పార్టీ సభ్యులు ఏదైనా నిరసనలకు హాజరైతే, అది వారి వ్యక్తిగతంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది.

# బీసీ కమిషన్ మారుతుందా

### ఉన్నదే కొనసాగుతుందా? కులగణన, స్థానిక ఎన్నికల నేపథ్యంలో చర్చ

హైదరాబాద్, : రాష్ట్రంలో కొత్త బీసీ కమిషన్ వస్తుందా, లేదా ఉన్నదాన్నే కొనసాగిస్తారా అని చర్చ సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కులగణన చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గత ఆరు నెలలుగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అభివృద్ధి పనులు, ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధుల విడుదల కోసం స్థానిక సంస్థల ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో పనులు చేయించిన సర్పంచులు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. తమ బకాయిలు ఇప్పించాలని అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ఉంది. అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని, దీనికోసం కుల గణన పూర్తి చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక కూడా దీన్ని నిలబెట్టుకుంటామని పలుమార్లు ప్రకటిస్తూ వస్తోంది. మూడు రోజుల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని మరొకసారి నొక్కి చెప్పారు. దాంతో బీసీ కమిషన్ విషయం కూడా చర్చకు వస్తోంది. కుల గణన ప్రక్రియ సాధారణంగా బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరగాల్సి ఉంటుంది. గణన ఎవరూ చేసినా డేటా మొత్తం బీసీ కమిషన్‌కు అందజేయాలి. అపుడు కమిషన్ ఆ డేటాను విశ్లేషించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి రిజర్వేషన్ల కోటాను ఖరారు చేయాల్సి ఉంటుంది. గతంలో సుప్రీం కోర్టు చెప్పిన ట్రిపుల్ టీ నియమం ప్రకారం ఇదే పద్ధతి అనుసరించాలి. ట్రిపుల్ టీలో భాగంగా డెడికేటెట్ బీసీ కమిషన్ కులాల వారి డేటా విశ్లేషణ చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల రిజర్వేషన్ 50 శాతం మించకుండా చూడాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం బీసీ కమిషన్‌కు టీవోఆర్ (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) జారీ చేయాలి. అంటే కమిషన్ విధివిధానాలు నిర్ణయిస్తూ టీవోఆర్ జారీ చేయాలి. అప్పుడే కుల గణన మొదలవుతుంది. అయితే ఇది కొత్త కమిషన్‌తో చేయిస్తారా? లేదంటే ప్రస్తుత కమిషన్‌నే కొనసాగిస్తారా? అన్నది ప్రస్తుతం చర్చగా సాగుతోంది.



### కుల గణనపై ఇప్పటికే నివేదికల సమర్పణ

బీసీ కమిషన్‌లో చైర్మన్ వకుళాభరం కృష్ణమోహన్ సహా మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. ఈ కమిషన్ ఇప్పటికే కులగణనపై కొంత కసరత్తు చేసింది. స్థానిక సంస్థల కోసమే గణన చేస్తే ఎలా చేయాలి? విద్యా ఉద్యోగ, రాజకీయ, సామాజిక స్థితిగతులు అంచనా వేసేలా విస్తృత స్థాయిలో కులగణన ఎలా చేయాలి? అనే విషయంలో ప్రభుత్వానికి పలు నివేదికలు ఇచ్చింది. ఆయా రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలు, అక్కడ ఎదురైన న్యాయపరమైన చిక్కుల గురించి కూడా వివరించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కొత్త కమిషన్ వచ్చి.. విషయం పట్ల అవగాహన చేసుకునే వరకు సమయం పడుతుందని, ఉన్న కమిషన్‌ను కొనసాగించడం మంచిదేమోనన్న వాదన వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం పాత వారితో వెళ్లిపోవడమా, పూర్తిగా తమ ముద్రతో కొత్త కమిషన్ ఏర్పాటు చేసుకోవడమా అనే విషయంలో ఏ నిర్ణయాన్ని స్పష్టంగా ప్రకటించడం లేదు. కులగణనపై అంతర్గతంగా ఒక ప్రణాళిక రచిస్తున్న తీరులోనే కమిషన్ విషయంలో ఏం చేయాలనే కసరత్తు కూడా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

### ప్రస్తుత రిజర్వేషన్లు

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం, బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవి. కానీ సుప్రీం కోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని తీర్పు వెలువరించడంతో ఎస్సీ,ఎస్టీలకు 27 శాతం పోనూ బీసీలకు 23 శాతం కేటాయించారు. 2018 తెలంగాణ పంచాయితీ చట్టంలో బీసీలకు వాస్తవానికి 34 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే తర్వాత సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వాటిని 23 శాతానికి తగ్గించారు.

# సైబర్ నేరాలకు ఏజెంట్లు!

### ప్రతి దశలో దళారుల నియామకం.. వారి ద్వారానే బ్యాంకు ఖాతాలు వాటితోనే యథేచ్ఛగా సైబర్ నేరాలు


హైదరాబాద్,: ఎక్కడో ఉత్తరాదిలో ఉంటూ.. అమాయకులకు కుచ్చుటోపీ పెడుతూ.. రూ.కోట్లు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు సహకరిస్తున్నదెవరో తెలుసా? వారు చేసే ప్రతీ నేరానికి సిమ్ కార్డులు మొదలు.. సెల్‌ఫోన్లు అందజేయడం, చివరకు అమాయకుల డబ్బును బదిలీ చేసుకునేందుకు బ్యాంకు ఖాతాల దాకా సమకూర్చేందుకు ఎక్కడికక్కడ ఏజెంట్లను నియమించుకుంటున్నారు. తెలంగాణలో మారుమూల జిల్లాలకు కూడా సైబర్ నేరగాళ్ల ఏజెంట్ల సంస్కృతి పాకిపోయిందంటే.. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. బాధితులు ఫిర్యాదు చేసినా.. బ్యాంకు ఖాతాలు ఎవరి పేరిట ఉన్నాయో.. వారు, ఏజెంట్లు మాత్రమే పట్టుబడుతున్నారు. సైబర్ కేటుగాళ్లు మాత్రం సురక్షితంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సైబర్‌క్రైమ్ పోలీసులు.. ఏజెంట్ల ద్వారా మూలాలకు వెళ్లి నేరస్థులకు బేడీలు వేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

### 30% కమీషన్..

సైబర్ నేరగాళ్లు తాము చేసిన నేరాల్లో ఏజెంట్లకు 30% కమీషన్ ఆశ చూపుతూ పని కానిచ్చేస్తున్నారు. ఏజెంట్లు గ్రామాల్లో ఉండే అమాయకులకు వల వేసి.. వారి పేరిట బ్యాంకు ఖాతాలు తెరిపించి, వాటి వివరాలను సైబర్ కేటుగాళ్లకు అందజేస్తూ.. లక్షలు గడిస్తున్నారు. నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన ప్రణయ్ శిందే అనే ఏజెంట్.. అక్కడ నిరుపేద రైతులు, రైతుకూలీల పేర్లతో 125కు పైగా బ్యాంకు ఖాతాలను తెరిపించినట్లు పోలీసులు గుర్తించారు. రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న సైబర్ నేరాల్లో బాధితుల సొమ్ము నిర్మల్ జిల్లాలోని బ్యాంకు ఖాతాల్లో జమ అవ్వడంతో.. పోలీసులు తీగ లాగితే.. ప్రణయ్ డొంక కదిలింది. ఇదే తరహాలో సెకండ్ హ్యాండ్ సెల్‌ఫోన్లు, గ్రామీణుల పేర్లతో తీసుకున్న సిమ్‌కార్డులను ఏజెంట్ల ద్వారా సంపాదిస్తున్న సైబర్ కేటుగాళ్లు.. వాటి సాయంతో నేరాలకు పాల్పడుతున్నారు. నేరం జరగ్గానే పోలీసులు ముందుగా దృష్టి సారించేది సెల్‌ఫోన్ నంబర్ యజమాని, స్మార్ట్‌ఫోన్ ఐఎంఈఐ నంబర్‌పైనే. పోలీసులు వారిని విచారించేలోపు.. సైబర్ నేరగాళ్లు నగదును విత్‌డ్రా చేసుకుని, గప్‌చిప్ అయిపోతున్నారు.

### పోలీసుల చేతిలో సైకాప్స్ అస్త్రం!

సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు తెలంగాణకు చెందిన వారే అయినా.. నిందితులు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నారు. దీంతో



సైబర్ నేరాల కట్టడిపై దృష్టి సారించిన రాష్ట్ర పోలీసులు.. అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించేందుకు టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇండియన్ సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ) సమాచారంతో.. రాష్ట్ర పోలీసులు సైబర్ క్రైం అనాలసిస్ అడ్ ప్రొఫైలింగ్ సిస్టం(సైకాప్స్) అనే టూల్‌ను రూపొందించారు. సైబర్ నేరగాళ్లు వాడిన సిమ్ నంబరు, ఐఎంఈఐ నంబర్‌ను ఇందులో ఎంటర్ చేస్తే.. వారు ఎక్కడున్నారో గుర్తించగలుగుతారు. ఇలా.. వేర్వేరు రాష్ట్రాలకు చెందిన 70 మంది కేటుగాళ్ల చిట్టాను ఈ యాప్‌లో పొందుపరిచారు. వీరు దేశవ్యాప్తంగా 9 వేలకు పైగా సైబర్ నేరాల కేసుల్లో నిందితులు. సైకాప్స్ మార్గదర్శనంలోనే ఇటీవల గుజరాత్‌లో 36మంది కేటుగాళ్లను పట్టుకోగలిగారు. వీరు దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా సైబర్ నేరాల్లో నిందితులు. వీరిపై తెలంగాణలో 150 వరకు కేసులుండడం గమనార్హం. సైబర్ పోలీసులు ఓ వైపు నేరగాళ్లపైన ఫోకస్ చేస్తూనే.. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. నేరం జరిగిన వెంటనే(గోల్డెన్ అవర్స్) ఫిర్యాదు చేస్తే.. పోగొట్టుకున్న డబ్బును తిరిగి రాబట్టవచ్చని, 1930కి ఫోన్ చేసి, ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

### బాధితులే ఏజెంట్లుగా మారి..

ట్రేడింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్ ఇలా రకరకాల పేర్లతో సైబర్ నేరగాళ్లు అమాయకులను ఉచ్చులోకి దింపుతుంటారు. అలా వారి ఉచ్చుకు చిక్కి.. ఉన్నదంతా పోగొట్టుకుంటున్న బాధితులు.. కమీషన్ల ఆశతో ఏజెంట్లుగా మారుతున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన కేశవరెడ్డి అలియాస్ మహా విషయంలో ఇదే జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. బెంగళూరులో నివసించే మహా.. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడేవాడు. బెట్టింగ్‌లో పోగొట్టుకున్న డబ్బును తిరిగి సంపాదించేందుకు సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపాడు. వారి కోసం బ్యాంకు ఖాతాలను సమకూర్చడం మొదలుపెట్టాడు.

# 3 నదులపై 3 వంతెనలు

- రీజనల్ రింగురోడ్డు ఉత్తర భాగంలో ఖరారు
- మూసీ నదిపై వలిగొండ సమీపంలోని పొద్దుటూరు వద్ద కి.మీ. నిడివితో నిర్మాణం
- మంజీరా నదిపై శివంపేట వద్ద.. హరిద్రా నదిపై తూప్రాన్ వద్ద నిర్మాణం
- ప్రస్తుతానికి నాలుగు లేన్లకు సరిపడా తొలి భాగం నిర్మాణం
- భవిష్యత్తులో వాటి పక్కనే రెండో భాగానికి ప్రణాళిక



హైదరాబాద్: రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో మూడు నదులపై వంతెనలను ఖరారు చేశారు. దక్షిణ భాగం రోడ్డును సొంతంగానే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే యోచనలో ఉండటంతో ఉత్తర భాగాన్ని పట్టాలెక్కించే పనిలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) తలమునకలై ఉంది. భూసేకరణ ప్రక్రియలో కీలక అంకమైన అవార్డులను పాస్ చేసే ప్రక్రియకు సిద్ధమవుతోంది. ఆ తర్వాత టెండర్ నోటిఫికేషన్ ఇవ్వబోతోంది. ఆపై మరో 5-6 నెలల్లో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో రోడ్డు డిజైన్ సహా ఇంటర్‌చేంజ్ వంతెలు, నదీ వంతెనలు, అండర్‌పాస్‌లు తదితర స్ట్రక్చర్ డిజైన్లు సిద్ధం చేసుకుంది. ఉత్తర భాగంలో మూడు చోట్ల రీజనల్ రింగురోడ్డు నదులను క్రాస్ చేస్తుంది. ఆ మూడు ప్రాంతాల్లో వంతెనలు నిర్మించనుంది. మూసీ నదిపై వలిగొండ మండలం పొద్దుటూరు గ్రామ సమీపంలో, మంజీరా నదిపై పుల్కల్ మండలం శివంపేట గ్రామ సమీపంలో, హరిద్రా నది (హల్దీ నది/హల్దీ వాగు) తూప్రాన్ దగ్గర ఈ వంతెనలను నిర్మించనున్నారు.

### మూసీపై కిలోమీటర్ పొడవుతో..

మూడు నదులపై నిర్మించే వంతెనల్లో మూసీ నదిపై దాదాపు కిలోమీటరు పొడవుతో వంతెన నిర్మాణం కానుంది. నల్లగొండ-భువనగిరి రోడ్డులో భాగంగా ఇప్పటికే వలిగొండ వద్ద వంతెన ఉండగా ఇప్పుడు వలిగొండ మండలం పొద్దుటూరు గ్రామ శివారులో ఈ వాగును రీజనల్ రింగురోడ్డు క్రాస్ చేయనుంది. అక్కడ కిలోమీటరు పొడవుతో వంతెనకు ఎన్‌హెచ్ఏఐ సిద్ధమవుతోంది. దీనికి దాదాపు రూ. 100 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు.

### నాందేడ్ జాతీయ రహదారికి సమాంతరంగా..

మెదక్-సంగారెడ్డి రోడ్డు 161వ నంబర్ నాందే డ్-హైదరాబాద్ జాతీయ రహదారిలో కలిసిన ప్రాంతంలో మంజీరా నదిపై వంతెన నిర్మించనున్నారు. పుల్కల్ మండలం శివంపేట గ్రామ సమీపంలో మంజీరా నదిని రీజనల్ రింగు రోడ్డు క్రాస్ చేయనుంది. దీంతో అక్కడ దాదాపు 600 మీటర్ల పొడవైన వంతెన నిర్మించనున్నారు. దీనికి దాదాపు రూ. 75 కోట్లు ఖర్చవుతుందని భావిస్తున్నారు.

### తూప్రాన్ సమీపంలో..

గజ్వేల్ మీదుగా ప్రవహిస్తూ మంజీరా నదిలో కలిసే హరిద్రా నదిపై తూప్రాన్ వద్ద మూడో వంతెనకు ఎన్‌హెచ్ఏఐ సిద్ధమవుతోంది. 44వ నంబర్ జాతీయ రహదారిపై ఇప్పటికే అక్కడ ఓ వంతెన ఉంది. దానికి దాదాపు చేరువలో తూప్రాన్ వద్ద మరో వంతెన రానుంది.

### తొలుత నాలుగు వరసలకే..

రీజనల్ రింగు రోడ్డును 8 వరుసలతో నిర్మించేలా ప్రణాళిక రచించినా తొలుత నాలుగు లేన్లకే పరిమితమవుతున్నారు. మిగతా నాలుగు లేన్లను భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తగు సమయంలో నిర్మించనున్నారు. అయితే ఆ నాలుగు వరుసలకు సరిపడా భూమిని సైతం సేకరించి చదును చేసి వదిలేయనున్నారు. మిగతా నాలుగు లేన్లను మాత్రం ఇప్పుడు నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో భాగంగానే వంతెనలు ఉంటున్నందున వాటిని కూడా ఎనిమిది వరుసలకు సరిపడేలా నిర్మించాల్సి ఉంటుంది. ఇప్పుడు ప్రధాన క్యారేజ్ వేను నాలుగు లేన్లకు పరిమితం చేసినందున వంతెనలను కూడా నాలుగు లేన్లకే సరిపడేలా నిర్మించనున్నారు. ఇప్పుడు నిర్మించే వంతెనల పక్కనే తదుపరి నాలుగు వరుసల వంతెనలు నిర్మించాల్సి ఉంటుంది. పక్కపక్కనే నిర్మించేప్పుడు పాత వంతెనల పిల్లర్లకు ఇబ్బంది ఏర్పడే ప్రమాదం పొంచి ఉంటుంది. అలాంటి ప్రమాదం లేకుండా ఫౌండేషన్‌లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఇందుకోసం వాటికి ప్రత్యేక డిజైన్‌ను అనుసరించనున్నారు.

## ఇంకో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం



**హైదరాబాద్, :** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముప్పై వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేశామని, ఇంకో ముప్పై ఐదు వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకాల కోసం చిత్తశుద్ధి తో పని చేస్తున్నామని, సివిల్స్ విద్యార్థులకు అతస్థైర్యం ఇవ్వడం కోసం మా ప్రయత్నమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొందరికి లక్ష చిన్నది కావచ్చు.. కొందరికి లక్ష ఎక్కువ కావచ్చు అని, కానీ మేము మీకు అండగా ఉన్నాం అని చెప్పడం కోసం మా ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. మీరు మా కుటుంబ సభ్యులు అని చెప్పే ప్రయత్నం మాది అని, చాలా కాలం సచివాలయం లేదని, సచివాలయం వచ్చాకా.. ఎవరికి అనుమతి లేదన్నారు. అలాంటి పరిస్థితి నుండి ఇది ప్రజలది అని నమ్మకం కలిగించే ప్రయత్నం చేశామని ఆయన తెలిపారు. అందుకే మిమ్మల్ని కూడా ఇక్కడికే రప్పించామని, ఇంటర్వ్యూలలో కూడా ఐఏఎస్ కి సెలక్ట్ అవ్వాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..'మన పిల్లలు ఎందుకు ఐఏఎస్ లుగా ఎందుకు ఎంపిక కాకూడదు అని మేము ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పరీక్షల మీద దృష్టి పెట్టండి. తెలంగాణలో విద్య సర్టిఫికెట్ కోర్సులకు పరిమితం అవుతుంది. పరిశ్రమలు పెట్టడానికి వచ్చే వాళ్లంతా .. వృత్తి నైపుణ్యం కలిగిన వాళ్ళ కోసం వెతుకుతున్నారు. విద్యార్దులకు.. కంపనీ లకు గ్యాప్ కనిపిస్తుంది. అందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు. వచ్చే ఏడాది నుండి స్పోర్ట్స్ యూనివర్సిటీ. గచ్చిబౌలి స్పోర్ట్ విలేజ్ పదేళ్లుగా నిరుపయోగంగా మారింది. ప్రతి నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. ఈ ఏడాది బడ్జెట్ లో ఐదు వేల కోట్లు పెట్టాం.. 100 నియోజక వర్గాల్లో కట్టబోతున్నం. పది పదిహేను రోజుల్లో ;ఇసి ల నియామకం. గతంలో పరీక్షలు పెట్టాలి అని ఆందోళన జరిగేది. ఇప్పుడు మేము పరీక్ష పెడుతుంటే..కొందరు వద్దు అని ఆందోళన చేయిస్తున్నారు. కొందరు ఉద్దేశ పూర్వకంగా రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు. గతంలో ఇలాగే రెచ్చగొట్టి విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకున్నారు. వాళ్ళ త్యాగం మీద రాజకీయం చేశారు. వాళ్ళ ఉద్యోగాలు పోగానే మళ్ళీ విద్యార్థుల రెచ్చగొడుతున్నారు. విద్యార్దులు ఎందుకు.. బావ బమ్మార్దులు దుక్కలెక్క ఉన్నారు.. మీరు దీక్షలు చేయండి అని నేను చెప్పిన. విద్యార్దులు కుట్ర లకు లొంగ కండి. సివిల్స్ ఇంటర్వ్యూలకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. మా ప్రాధాన్యత రైతులు..విశ్వ విద్యాలయం .. ఉద్యోగాలు. గత పాలకులకు ప్రాధాన్యత ఇది కాదు.. భవనాలు ఆస్తులు వారి ప్రాధాన్యత.. నల్గొండ జిల్లాలో ఎస్సైల ఎంపిక ఎక్కువ ఉంటుంది. 30 ఏండ్లు నుండి అక్కడ పోటీ ఎక్కువ. ప్రతి గ్రామంలో పోటీ పెరిగి ఎస్ఐ లు అవుతున్నారు. సివిల్స్ కూడా అలాగే పోటీ పడాలి. మెయిన్స్ కి వెళ్ళాలి..మీకు ఏ సమస్య వస్తె..మీకు అన్నగా నేనుఅండగా ఉంట'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ప్రజలు మెచ్చే నాయకుడిగా పనిచేసి చూపిస్తా..



**అమరావతి,:** గత ప్రభుత్వంపై మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని గత ఐదేళ్ళ పాలనలో చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవస్థలు అన్నీ భ్రష్టు పట్టించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని.. రూ.13 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని తెలిపారు. ఏ మంత్రి, ఏ శాఖను రివ్యూ చేసినా.. ఎక్కడా అప్పులు తప్ప ఆదాయం కనిపించడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. ఒకొక్క హామీని నెరవేరుస్తామని చెప్పారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పెంచిన పింఛన్లు అందించామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ఐదేళ్లలో పేద వారికి అన్నం పెట్టడానికి కుడా ఇష్టం లేకుండా అన్న క్యాంటీన్లు తీసివేశారని వ్యాఖ్యానించారు. గతంలో కట్టిన భవనాల్లో సాంఘీక కార్యక్రమాలు చేపట్టారని.. రాష్ట్రంలో మరో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభానికి అంచనా వేశామని పేర్కొన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్న సమయంలో శ్రేయోభిలాషులు, ఎన్ఆర్ఐ సోదరులు ఇచ్చిన డబ్బులతో అన్న క్యాంటీన్ నడిపామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్నానని పేర్కొన్నారు. ఛాలెంజింగ్ గా ఉన్న కార్యక్రమాలు చిత్తశుద్ధితో నిర్వహిస్తానని.. ప్రజలు మెచ్చే నాయకుడిగా పనిచేసి చూపిస్తానని మంత్రి చెప్పారు. ఇదిలా ఉంటే.. అధికారులు బదిలీలు పారదర్శకంగా జరుగుతాయన్నారు. అటెండర్ నుండి ఉన్నతాధికారి వరకు బదిలీలు కోసం ఒక్క పైసా ఇచ్చినా తీసుకునే చర్యలు తీసుకుంటామని అన్నారు. బదిలీల కోసం పైరవీలను ప్రోత్సహించవద్దని తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు గౌరవాన్ని పెంచే విధంగా తాను పని చేస్తానని చెప్పారు. మరోవైపు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం



**హైదరాబాద్, :** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మన రాష్ట్రం నుండి పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుండి ఎక్కువ మంది ఎంపిక అవ్వాలన్నారు. వాళ్లకు ఆర్థిక ఇబ్బంది నీ కొంతైనా తగ్గించాలని లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, లక్ష పెద్ద నగదు కాకపోయినా.. కొంతైనా ఉపశమనం కలగాలని మా ప్రయత్నమన్నారు భట్టి విక్రమార్క. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఓపెన్ చేస్తున్నామని, ఐదు వేల కోట్లు మౌలిక వసతుల కోసం ఖర్చు చేయబోతున్నామన్నారు. గత ప్రభుత్వం 3 వేల కోట్లు ఖర్చు చేస్తే..మేము ఐదు వేల కోట్లు పెడుతున్నామని, విద్యకు అంత ప్రాధాన్యత ఇస్తున్నామని, స్కిల్ యూనివర్సిటీ తో యువతకు ఉపాధి కల్పన కి కృషి చేస్తున్నామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఈ దేశ చరిత్రలో ఎవరూ కూడా ఆలోచన చేసి ఉండరని, పెద్ద ఎత్తున ఈ స్కూల్స్ మొట్ట మొదటి సారి మొదటి సంవత్సరంలోనే రూ. 5 వేల కోట్లతో నిధులు ఖర్చుపెట్టబోంతోందన్నారు. రాష్ట్రంలో గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్, ఇన్‌ఫ్రాస్టక్చర్ కోసం సంవత్సరానికి రూ.3 కోట్లు ఖర్చుపెట్టేదని, కానీ ఈ సంవత్సరం మేము రూ. 5 వేల కోట్లకు పెంచామని ఇది మా ప్రాధాన్యత అని చెప్పుకొచ్చారు. విద్య కోసం అంగన్వాడి దగ్గర నుంచి మొదలు కొని ప్రణాళికలు తయారు చేశామని వెల్లడించారు. హైయర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ పై ఫోకస్ పెట్టామన్నారు. మరోవైపు నేడు రాష్ట్రానికి 4వ సిటీ రాబోతుందని, ఆ ప్రాంతంలో స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. టెక్నాలజీ పెరుగుతున్న క్రమంలో ఇండస్ట్రీలకు అనుగుణంగా సిలబస్‌ను తయారు చేసేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. స్కిల్ వర్సిటీలో చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. దాదాపు రాష్ట్రంలోని 63 ఐటీఐలు కళాశాలలు మూసివేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఆ ఐటీఐలను అడ్వాన్స్ స్కిల్ సెంటర్‌లుగా భవిష్యత్తులో అప్‌గ్రేడ్ చేస్తామని తెలిపారు.

## పెరుగుతున్న డెంగ్యూ మరణాలపై కేటీఆర్ ఆందోళన



**హైదరాబాద్, :** డెంగ్యూ మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన సమస్యను గుర్తించి తెలంగాణలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని సూచించారు. రాష్ట్రంలో డెంగ్యూ మరణాలు లేవని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుండగా, శనివారం కనీసం ఐదుగురు, సోమవారం మూడు మరణాలు నమోదయ్యాయని రామారావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు మందుల కొరతను ఎదుర్కొంటున్నాయని, పెరుగుతున్న కేసుల కారణంగా చాలా ఆసుపత్రుల్లో ముగ్గురు నలుగురు రోగులు ఒకే బెడ్‌ను పంచుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. "డేటాను ఎవరు దాచారు , ఎందుకు? తీవ్రమైన సమస్య ఉందని అంగీకరించడానికి , ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించడానికి సమయం ఆసన్నమైంది, "అని ఆయన చెప్పారు. మరో పోస్ట్‌లో, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గత రెండు సీజన్‌లుగా రైతు భరోసా పెట్టుబడి మద్దతును అమలు చేయనందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నెరవేర్చడంలో విఫలమైందని, రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు అందకుండా చేసిందన్నారు. "పంట రుణమాఫీని తిరస్కరించిన వారి కంటే లబ్ధిదారుల సంఖ్య చాలా తక్కువ. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఎందుకు ప్రయోజనం లేకుండా పోయిందో వారికి వివరించడానికి ఎవరూ లేరు. రైతులను మోసం చేసేందుకు కాంగ్రెస్ మరోసారి శూన్య హస్తాన్ని ప్రదర్శించింది.

# కృత్రిమ సంక్షిప్తం



పుస్తకం మొత్తం చదవనక్కరలేకుండా కేవలం అట్టల వెనుక ఉన్నది చదివి కూడా 'సమీక్ష' రాయొచ్చునని... సాహిత్య ప్రపంచంలో ఒక జోక్. చదవడానికి బద్ధకించడం అనేది సర్వ మానవ సమస్య. మన సినిమా రూపొందుతున్నది దీని ఆధారంగానే కాబట్టి దీన్నొకసారి చదవమని 'ఎ కాక్ అండ్ బుల్ స్టోరీ'లో సినిమా నటుడి పాత్రధారికి దర్శకుడి పాత్రధారి ఒక పుస్తకం ఇస్తాడు. ఆ నూరు పేజీల భారీ పుస్తకాన్ని చదవలేక, అందులోని సారాంశం ఏమిటో తన భార్యను చెప్పమంటాడు నటుడు. అలాంటివాళ్ల కోసమే కాబోలు, పుస్తకాలు సంక్షిప్తంగా రావడం మొదలైంది. కాలం తెచ్చిన మార్పుల్లో వేగం ఒకటి. దేనిమీదా ఎక్కువసేపు ఎవరూ నిలబడటం లేదనేది అందరూ అంగీకరిస్తున్న మాట. ప్రయాణ సాధనాలు పెరిగి జీవితం వేగవంతం కావడానికీ, పాఠకులు చదవడం తగ్గిపోవడానికీ సంబంధం ఉంది. ఆ పెరిగిన వేగానికి తగినట్టుగా పాఠకులను శ్రోతలుగా మార్చడానికి ఆడియో బుక్స్ మార్కెట్ ప్రయత్నించింది. గంటల తరబడి ఉండే నవలలు యథాతథంగా రికార్డు చేస్తే ఖర్చుతో పాటు అసలుకే మోసం రావొచ్చు. అలా పుట్టినవే అబ్రిడ్జ్‌డ్ ఆడియో బుక్స్. హెలెన్ కెల్లర్, ఎడ్గార్ అలెన్ పో, డైలాన్ థామస్ లాంటివారి రచనలు అమెరికాలో తొలుదొలుత ఆడియో బుక్స్‌గా వచ్చాయి. అలాగే అచ్చు పుస్తకాలు ఎన్నో కుదించుకుని అందుబాటులోకి వచ్చాయి. అలా కుదించడం వల్ల కొత్త పాఠకులు సాహిత్యంలో అందుబాటులోకి వచ్చారు. ఉదాహరణకు ఇలా వచ్చిన 'ఏడు తరాలు', 'గాన్ విత్ ద విండ్' లాంటి నవలల అనువాదాలు తెలుగులో ఎంతో ఆదరణ పొందాయి. ఎన్నో మేలిమి రచనలను 'పీకాక్ క్లాసిక్స్' ప్రత్యేకించి సంక్షిప్తంగా తెలుగులోకి అనువదింపజేసి ప్రచురించింది. సచిత్ర బొమ్మల భారతం, సచిత్ర బొమ్మల రామాయణం లాంటి పుస్తకాలు మనకు తెలియనివి కాదు. పిల్లల కోసం, పిల్లలంత ఓపిక మాత్రమే ఉన్న పెద్దల కోసం ఎన్నో పుస్తకాలు ఇలా పొట్టిరూపాల్లో వచ్చాయి. పుస్తకాలను సంక్షిప్తం చేయడం దానికదే ఒక ఎడిటింగ్ స్కిల్. సారం చెడకుండా, టోన్ మారకుండా, 'అనవసర' వివరాలు లేకుండా కుదించడం చిన్న విషయమేమీ కాదు. రచయిత ఒక పదం వాడటానికి ఎంతగా ఆలోచిస్తాడో, దాన్ని తొలగించడానికి సంక్షిప్తకుడు అంతే గింజుకుంటాడు. అలాంటి రంగంలోకి కృత్రిమ మేధ జొరబడటమే ఇప్పుడు సాహిత్య లోకంలో సంచలనమైంది. ఐఫోన్, ఐప్యాడ్ యూజర్ల కోసం జూలై నుంచి కొత్త ఏఐ యాప్ 'మాజిబుక్' అందుబాటులోకి వచ్చింది. ఆంగ్ల క్లాసిక్ రచనలను కుదించడం ఈ యాప్ ప్రత్యేకత. మాబీ డిక్, ఎ టేల్ ఆఫ్ టు సిటీస్, ద కౌంట్ ఆఫ్ మాంటె క్రిస్టో, క్రైమ్ అండ్ పనిష్మెంట్, డ్రాకులా, రాబిన్‌సన్ క్రూసో, ద త్రీ మస్కటీర్స్, ద పిక్చర్ ఆఫ్ డోరియన్ గ్రే, ద గ్రేట్ గాట్స్‌బీ లాంటి రచనలు ఇందులో ఉన్నాయి. ఇందులో అత్యధికం తెలుగులోకి అనువాదమైనవే. ఉదాహరణకు చార్లెస్ డికెన్స్ రాసిన 'ఎ టేల్ ఆఫ్ టు సిటీస్' ప్రారంభ వాక్యాలు ఉద్విగ్నభరితంగా ఉంటాయి. 'ఇట్ వాజ్ ద బెస్ట్ ఆఫ్ టైమ్స్, ఇట్ వాజ్ ద వరస్ట్ ఆఫ్ టైమ్స్.' ('అది ఒక వైభవోజ్వల మహాయుగం, వల్లకాటి అధ్వాన్న శకం'బీ రెండు మహానగరాలు- తెన్నేటి సూరి అనువాదం.) వీటిని, 'ఇట్ వాజ్ ఎ టైమ్ వెన్ థింగ్స్ వర్ వెరీ గుడ్ అండ్ వెరీ బ్యాడ్' ('అదొక చాలా మంచి చాలా చెడ్డల కాలం') అని ఏఐ కుదించిందని విమర్శకులు ఎత్తిపొడుస్తున్నారు. సంక్లిష్టమైన వాక్య సంచయనానికి లోనుకావడం బౌద్ధిక వృద్ధికి కీలకం అంటారు యూనివర్సిటీ ఆఫ్ బఫెలోకు చెందిన లింగ్విస్టిక్స్ ప్రొఫెసర్ కసాండ్రా జాకబ్స్. రచయితలు తమ పదాలను ఉద్దేశపూర్వకంగా ఎంచుకుంటారనీ, ఏఐ సరళీకృతం చేయడంలో అవి నష్టపోతామనీ ఆమె చెబుతారు. కథకు సంబంధించిన అసలైన అంతరార్థం పోయి, అది తప్పుడు భావనకు దారితీయవచ్చని హెచ్చరిస్తారు. మరో రకమైన విమర్శ భాషకు సంబంధించినది. పొలిటికల్ కరెక్ట్‌నెస్, తటస్థ మాటల వాడుక పెరుగుతున్న నేపథ్యంలో, అలాగే శిక్షణ పొందివుండే ఏఐ 'సహజంగానే' రచనలోని అసలు మాటల స్థానంలో బోలు మాటలు చేర్చవచ్చు. కొన్నింటిని వివాదాస్పదమైన అంశాలుగా అది చూడవచ్చు. దాంతో రచనలోని భావోద్వేగ తీవ్రతకు తీవ్రనష్టం వాటిల్లుతుంది. అయితే, 'పుస్తకాలను, వాటి ఆలోచనలను ప్రజాస్వామీకరించడమే' తమ మిషన్ అని మాజిబుక్ సమర్థించుకుంటోంది. ఆంగ్లం నేర్చుకుంటున్నవారు, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇంకా డిస్‌లెక్సియా, తీవ్ర ఏడీహెచ్‌డీ ఉన్నవారికి ఇవి ఉపకరిస్తాయని చెబుతోంది. 'రోబో' సినిమాలో 'చిట్టి రోబో' వందల పుస్తకాలను ఇట్టే స్కాన్ చేయగలుగుతాడు. పుస్తకాలు చదవాలి అనుకుంటూనే చదవలేకపోయే అందరి కల అది. తలగడగా పెట్టుకుంటే వాటికవే అక్షరాలు తలలోకి వెళ్లిపోతే బాగుంటుందని చిన్నతనంలో అనుకోనివాళ్లెవరు? అదంతా 'కృత్రిమ' ప్రపంచం. సహజ ప్రపంచంలో మనమే చదువుకోవాలి. సహజంగా చదవలేనప్పుడే కృత్రిమ సాయం అవసరం అవుతుంది. అయితే, రామాయణాన్ని ఆసాంతం చదవనూవచ్చు. కట్టె కొట్టె తెచ్చె అనేలా విషయమేమిటో తెలుసుకోనూవచ్చు. కానీ విషయం ఏమిటి అని తెలుసుకోవడంలో అసలు విషయం మొత్తం రాదనేది రసజ్ఞులందరికీ తెలుసు. విందు భోజనం విందు భోజనమే, రుచి చూడటం రుచి చూడటమే! ఏది కావాలి అనేది మన మేధో కడుపును బట్టి నిర్ణయించుకోవడమే. కానీ ఓసారంటూ రుచి చూడటం కూడా విందు భోజనానికి ఉపక్రమించేలా చేస్తుందేమో! కాకపోతే ఆ రుచి ఆ విందుకు దీటుగా ఉండాలి.

# సోషల్ మీడియాలో పుంజుకున్న కాంగ్రెస్

### పెరుగుతున్న లైక్స్, షేర్స్, కామెంట్స్- భారత్ జోడో యాత్రతో మారిన సీన్

### వినూత్న ఎత్తుగడలతో యువతకు చేరువ




న్యూఢిల్లీ :2014, 2019 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయంలో సామాజిక మాధ్యమాల పాత్ర ఎంతైనా ఉంది. ట్విటర్, వాట్సప్, ఫేస్బుక్ వంటి మాధ్యమాలను ఆ పార్టీ గరిష్టంగా ఉపయోగించుకొని లబ్ది పొందింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా సోషల్ మీడియాను వాడుకోవడంలో ముందడుగు వేస్తోంది. ఆ పార్టీ పోస్టులకు యువత నుండి లైకులు, షేర్లు, కామెంట్లు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి. ఒకప్పుడు సోషల్ మీడియాలో మోడీకి ఎంతో క్రేజ్ ఉండేది. ఇప్పుడు దానిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సొంతం చేసుకుంటున్నారు.

### 2014 వరకూ బీజేపీదే హవా

బీజేపీకి విస్తృతమైన మీడియా వ్యవస్థ ఉంది. దశాబ్ద కాలం నుండే ఆ పార్టీ మౌలిక సదుపాయాల కల్పనపై పెద్ద ఎత్తున సొమ్ము పెట్టుబడి పెడుతోంది. సోషల్ మీడియా శక్తి ఏమిటో తెలిసిన నరేంద్ర మోడీ, దానిని గత కొన్ని సంవత్సరాలుగా సమర్థవంతంగా వాడుకుంటున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో సామాజిక మాధ్యమాల ద్వారా బీజేపీ ఎంతో లబ్ది పొందింది. 2012 గుజరాత్ ఎన్నికలలోనూ సోషల్ మీడియాను మోడీ విస్తృతంగా ఉపయోగించుకున్నారు. 2009లో ట్విటర్లో చేరారు. అది యువతను ప్రభావితం చేస్తుందని ఆయనకు బాగా తెలుసని రాజకీయ విశ్లేషకుడు అమితాబ్ తివారీ చెప్పారు. రాహుల్ గాంధీకి 2014లో సైతం ట్విటర్ ఖాతా లేదు. 2015లోనే ఆయన అందులో చేరారు. 2014 నుండే బీజేపీ సోషల్ మీడియాను సొంతం చేసుకుంటే కాంగ్రెస్ కుంభకర్ణుడిలా నిద్ర పోయిందని పరిశోధనాత్మక జర్నలిస్ట్ స్వాతి చతుర్వేది వ్యాఖ్యానించారు.

### ఇప్పటికీ ఆ పార్టీదే పైచేయి

2014 ఎన్నికల్లో ఎదురైన పరాభవం నేపథ్యంలో సోషల్ మీడియా సత్తా ఏమిటో కాంగ్రెస్ గుర్తించింది. ఆ వెంటనే రంగంలోకి దిగి దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అయితే ఇప్పటికీ సోషల్ మీడియాలో బీజేపీదే పైచేయి అని చెప్పక తప్పదు. గత నెలలో ప్రధాని మోడీని ఎక్స్లో 10.1 కోట్ల మంది ఫాలో అయ్యారు. రాహుల్ను ఫాలో అయిన వారి సంఖ్య 2.67 కోట్లు మాత్రమే. ఇన్స్టాగ్రామ్లో మోడీని 9.13 కోట్ల మంది, రాహుల్ను 1.07 కోట్ల మంది ఫాలో అయితే యూట్యూబ్లో మోడీని 2.52 కోట్ల మంది, రాహుల్ను 86 లక్షల మంది ఫాలో అయ్యారు. ఫేస్బుక్లో మోడీని 4.9 కోట్ల మంది ఫాలో అయితే రాహుల్ను 72 లక్షల మంది మాత్రమే ఫాలో అయ్యారు. కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులతో పోలిస్తే బీజేపీ, ప్రధాని మోడీకి ఫాలోవర్లు, సబ్స్క్రైబర్లు అధికంగా ఉన్నారు.

### దూసుకుపోతున్న కాంగ్రెస్

అయితే సంఖ్యాపరంగా అంచనాలు వేయడం సరికాదని, లైకులు, షేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ఛైర్పర్సన్ సుప్రియా శ్రీనాట్ చెప్పారు. ఈ సంవత్సరం మార్చి 16 నుండి మే 30 వరకూ సమాచారాన్ని విశ్లేషిస్తే సోషల్ మీడియాలో కాంగ్రెస్ ఎలా పుంజుకుంటుందో అర్థమవుతుంది. ఆ నెలన్నర వ్యవధిలో యూట్యూబ్లో కాంగ్రెస్కు 61.3 కోట్ల వ్యూస్ వస్తే బీజేపీకి 15 కోట్లు మాత్రమే వచ్చాయి. ఎక్స్లో కాంగ్రెస్కు సగటున 2.500-3,000 లైక్స్ వచ్చాయి. బీజేపీకి వచ్చినవి 260-300 మాత్రమే. ఇక ఫేస్బుక్లో సగటు లైక్స్ విషయంలో బీజేపీ కంటే కాంగ్రెస్ బాగా ముందంజలో ఉంది. ఇక ఇన్స్టాగ్రామ్లో అయితే చెప్పనక్కర లేదు. అందులో కాంగ్రెస్కు 1.22 లక్షల లైక్స్ రాగా బీజేపీకి వచ్చినవి కేవలం 22,945 మాత్రమే.

### సమస్యలకు ప్రాధాన్యత

సోషల్ మీడియా వ్యూహాన్ని మార్చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం మొదలు పెట్టింది. ఫలితంగా లోక్సభలో దాని ప్రతినిధ్యం పెరుగుతూ వస్తోంది. దేశ జనాభాలో 66 శాతం మంది 35 సంవత్సరాల లోపు వయసున్న వారే. ఈ వయసు వారు కేవలం వాట్సప్, ఫేస్బుక్ పైనే కాకుండా వివిధ సామాజిక మాధ్యమ వేదికల్లో కూడా క్రియాశీలకంగా ఉంటున్నారు. ఇది కాంగ్రెస్కు లాభిస్తోంది.

### జోడో యాత్రతో

రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్రతో సోషల్ మీడియాలో కాంగ్రెస్ దశ తిరిగింది. ఆ యాత్ర ప్రారంభానికి ముందు కాంగ్రెస్ తన సోషల్ మీడియా వ్యవస్థను ప్రక్షాళన చేసింది. మీడియా రంగంలో హేమాహేమీలను అందులో నియమించింది. యాత్ర సందర్భంగా 137 రాజకీయేతర గ్రూపులు కాంగ్రెస్లో చేరాయి. నాలుగున్నర నెలల పాటు కొనసాగిన యాత్ర కారణంగా ఎక్స్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్లలో కాంగ్రెస్కు ఫాలోవర్లు బాగా పెరిగిపోయారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ బృందం పెట్టే పోస్టులు, వ్యంగ్య చిత్రాలు, స్కిట్లు యువతను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. కాంగ్రెస్ బృందం పన్నుతున్న వ్యూహాలకు బీజేపీ చిత్తవుతోంది. సంప్రదాయ మీడియా మోడీకి కొమ్ము కాస్తుంటే బీజేపీ వ్యతిరేక, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారానికి యూట్యూబ్ వేదికగా మారింది. ఎక్స్, ఇన్స్టాగ్రామ్లో క్రియాశీలకంగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ వాట్సప్లో బీజేపీని చేరుకునేందుకు ప్రయత్నిస్తోంది.

# మా ఫోన్లపై నిఘా పెట్టారు..



సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి భారీగా అవినీతికి పాల్పడుతున్నారు అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు చంద్రమోహన్ రెడ్డి 3 లక్షల రూపాయల డిమాండ్ చేశారని బీజేపీ నేత పెంచలయ్య ఆరోపించారు.. తన వద్ద అంత డబ్బులు లేవని చెప్పినా.. సోమిరెడ్డి కనికరించలేదని ఆరోపణలు చేశారు. అది మేము చేయించినట్లు ఆరోపించగా.. నగదు చేతులు మారాయని అందువల్లే విమర్శలు చేశారని టీడీపీ నేతలు అంటున్నారు.. మాకు ఆయనకు సంబంధం లేదు అని కాకాణి చెప్పుకొచ్చారు ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఉంది.. మా ఫోన్లపై నిఘా పెట్టారు.. నేను పెంచలయ్యతో మాట్లాడానేమో చూసుకోండి అని కాకాణీ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, తాను నిజాయితీపరుడినని సోమిరెడ్డి నిరూపించుకోవాలి అని కాకాణీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. పెంచలయ్య ఆరోపణలపై వెంకటాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.. ఆయన వీడియోను ఫార్వర్డ్ చేసినందుకు నాపై %ూ%2గా కేసు పెట్టారు.. పోలీసు కేసులకు భయపడం.. సోమిరెడ్డి అవినీతికి పాల్పడినా మాట్లాడకూడదా.. సోమిరెడ్డిపై ఇతరులు చేసిన ఆరోపణలను ఫార్వర్డ్ చేయడం తప్పా అంటూ ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు బెదిరించడం.. అధికారంలో లేనప్పుడు బ్లాక్ మెయిల్ చేయడం సోమిరెడ్డి నైజం.. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, అంగన్వాడి, ఔట్ సోర్సింగ్, ఉద్యోగాలకు డబ్బులు తీసుకున్నారు అని ఆరోపణలు గుప్పించారు. ఇప్పుడు ఉద్యోగుల బదిలీలకు కూడా డబ్బులు తీసుకుంటున్నారు అని మాజీ మంత్రి కాకాణీ అన్నారు. అలాగే, ఏపీ జెన్కోకు చెందిన విద్యుత్ ప్లాంట్ బూడిదకు సంబంధించిన బల్కర్ల నుంచి మామూళ్లు తీసుకుంటున్నారు అని మాజీమంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. సర్వేపల్లి నియోజకవర్గంలో లే- అవుట్ యజమానుల నుంచి మామూళ్ళు తీసుకున్నారు.. అప్పట్లో వాళ్లందరూ నా బినామీలు అన్నారు.. లే- అవుట్ లన్నీ ధ్వంసం చేశారు.. ఇప్పుడు డబ్బులు తీసుకొని వాటికి అనుమతులు ఇస్తున్నారు.. ఇప్పుడు ఏమీ చేయలేక కేసులు పెడుతున్నారు అని ఆయన ప్రశ్నించారు. కేసులకు భయపడితే రాజకీయాల్లో ఉండగలమా.. సోమిరెడ్డి చేసే అవినీతి పనులకు సంబంధించి ఒక రికార్డును విడుదల చేస్తాం.. ఇరిగేషన్ పనులను పరిశీలించడం కాంటాక్టర్లను బెదిరించి.. మామూళ్లు వసూలు చేయడం సోమిరెడ్డికి అలవాటుగా మారింది.. ఎస్ఎన్జే డిస్టిలరీస్ నుంచి నేను మామూళ్లు తీసుకున్నానని సోమిరెడ్డి ఆరోపించారు.. దమ్ముంటే నిరూపించాలి.. నేను చెప్పిన అంశాలపై విచారణ చేస్తే ఎవరు దోషి అనే విషయం తేలుతుంది అని కాకాణీ గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు.

# డబుల్ ఇస్మార్ట్ బాక్సాఫీస్.. ఇది నెంబర్ వన్ రికార్డ్






రామ్ పోతినేని పూరి జగన్నాథ్ కాంబినేషన్లో తెరకెక్కిన డబుల్ ఇస్మార్ట్ ఆగష్టు 15న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని థియేటర్స్ లోకి తీసుకొచ్చారు. సినిమా కోసం చాలా గట్టిగా ప్రమోషన్స్ చేశారు. కచ్చితంగా డబుల్ ఇస్మార్ట్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకొని పూరి జగన్నాథ్ బౌన్స్ బ్యాక్ అవుతారని అందరూ ఆశించారు. అయితే ఈ సినిమా ఎవ్వరి అంచనాలని అందుకోలేకపోయింది. పూరి జగన్నాథ్ సినిమాలు ఇష్టపడే ఆడియన్స్ ని సైతం డబుల్ ఇస్మార్ట్ మూవీ నిరాశపరిచింది. మూవీలో సరైన కథ లేకపోతే ఎంత పెద్ద స్టార్ తో సినిమా తీసిన వర్క్ అవుట్ కాదనే విషయం గత కొన్నేళ్లుగా తెలుస్తూనే ఉంది. మరోసారి డబుల్ ఇస్మార్ట్ కూడా దీనిని ప్రూవ్ చేసింది. కేవలం హీరో క్యారెక్టరైజేషన్ తో ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయాలనే పూరి జగన్నాథ్ ప్రయత్నం ఈ సారి విఫలం అయ్యిందనే మాట సినీ విశ్లేషకుల మంచి వినిపిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ కలెక్షన్స్ మొదటి రోజు ఎక్స్ పెక్ట్ చేసిన స్థాయిలో రాలేదు. సినిమాకి డివైడ్ టాక్ రావడంతో తరువాత ఎక్కడా కోలుకోలేదు. దీంతో ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్ మూవీ ఓ అరుదైన రికార్డ్ ని ఖాతాలో వేసుకుంది. మూవీ థీయాట్రికల్ బిజినెస్ లో అతి తక్కువ కలెక్షన్స్ సాధించిన సినిమాగా ఎన్టీఆర్ కథానాయకుడు రికార్డ్ ని డబుల్ ఇస్మార్ట్ బ్రేక్ చేసింది. ఇప్పటి వరకు కలెక్షన్స్ పరంగా ఎన్టీఆర్ కథానాయకుడు మూవీ 28 శాతం రికవరీతో మొదటి స్థానంలో ఉండేది. అయితే ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్ అయితే థీయాట్రికల్ బిజినెస్ పైన కేవలం 22% కలెక్షన్స్ ని మాత్రమే సాధించింది.

తద్వారా టాలీవుడ్ బిగ్గెస్ట్ డిజాస్టర్ చిత్రాల జాబితాలో మొదటి స్థానంలో నిలిచినట్లు అయ్యింది. ఈ సినిమాపై 50 కోట్ల థీయాట్రికల్ బిజినెస్ జరిగింది. దీంట్లో కనీసం 10 కోట్ల రికవరీ కూడా డబుల్ ఇస్మార్ట్ సాధించలేకపోయిందని టాక్. డబుల్ ఇస్మార్ట్, ఎన్టీఆర్ కథానాయకుడు తర్వాత అతి తక్కువ శాతం రికవరీ రేట్ ఉన్న సినిమాలుగా లైగర్ 31%, భోళా శంకర్ 33%, ఆచార్య 34%, రాధేశ్యామ్ 40% ఉన్నాయి. ఇందులో రెండు మెగాస్టార్ చిరంజీవి సినిమాలు కాగా, ఒకటి యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ మూవీగా ఉంది. అంటే ఈ లెక్కన కేవలం స్టార్ హీరో ఇమేజ్ అనేది మూవీ ఓపెనింగ్ కలెక్షన్స్ వరకు మాత్రమే పనిచేస్తుంది తప్ప లాంగ్ రన్ వసూళ్లని ప్రభావితం చేయలేదనేది స్పష్టం అవుతోంది.




# నయన మనోహరి నేహా శెట్టి.. అందానికి అందం..




మంగళూరు బ్యూటీ నేహా శెట్టి గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. డీజే టిల్లు సినిమాలో రాధిక పాత్రలో తెలుగు ప్రజల హృదయాలకి నేహా శెట్టి దగ్గరైపోయింది. ఆ సినిమాలో టిల్లుని చీట్ చేసే హీరోయిన్ గా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో నేహా శెట్టి ఆకట్టుకుంది. ఈ సినిమా ఓ విధంగా నేహా శెట్టిని తెలుగులో స్టార్ యాక్టర్ గా మార్చేసింది. ఈ ఏడాది గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో రాధిక క్యారెక్టర్ కి కంప్లీట్ అపోజిట్ రోల్ లో నేహా శెట్టి నటించి మెప్పించింది. ఈ క్యారెక్టర్ లో కూడా నేహా శెట్టి తన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ బ్యూటీ కన్నడంలో స్టార్ హీరో గణేష్ కి జోడీగా ముంగారు మళె 2తో తెరంగేట్రం చేసింది. ఈ సినిమా నేహాకి ఆశించిన స్థాయిలో సక్సెస్ ఇవ్వలేదు. తరువాత తెలుగులోకి పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆకాష్ హీరోగా తెరకెక్కిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా కూడా నేహాకి కమర్షియల్ బ్రేక్ ఇవ్వలేదు. తరువాత గల్లీరౌడీ సినిమాలో కాస్తా ఫన్ టచ్ ఉన్న క్యారెక్టర్ లో నేహా నటించింది. అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా ఈ అమ్మడు సందడి చేసింది. డీజే టిల్లు మాత్రం నేహా శెట్టికి కమర్షియల్ గా బ్రేక్ ఇచ్చింది. బెదుర్లంక 2012 చిత్రంలో కార్తికేయకి జోడీగా నటించి సక్సెస్ అందుకుంది. రూల్స్ రంజన్ లో కిరణ్ అబ్బవరంతో జతకట్టింది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి నేహా శెట్టి నుంచి చివరిగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హీరోయిన్ గా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. ఇదిలా ఉంటే నేహా శెట్టి ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ పిక్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. ఇదిలా ఉంటే తాజాగా మరో గ్లామరస్ ఫోటోషూట్ ని ఇన్ స్టాగ్రామ్ లో నేహా శెట్టి షేర్ చేసింది. ఇందులో వైట్ కలఇందులో వైట్ కర్ షర్టు ధరించి ఘాటైన ఫోజులుతో బ్లాక్ అంజన్లు నుంచి డ్ వైట్ ఫోటోలతో సందడి చేసింది. ఈ లుక్స్ లో నేహా శెట్టి చాలా రొమాంటిక్ గా ఉందనే మాట నెటివినిపిస్తోంది. అలాగే అందాన్ని పొగిడేస్తూ ఆమె అభిమానులు డిఫరెంట్ కామెంట్స్ పెడుతున్నారు. మంచి గ్లామర్ రోల్ లో నేహా శెట్టిని సినిమాలలో చూడాలని అనుకుంటున్నట్లు ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు.


# అందమైన చూపు తిప్పనివ్వని ప్రతిబింబం!



'యే మేరీ లైఫ్ హై' టీవీ సిరీస్ తో ఉత్తరాది బుల్లితెర ప్రేక్షకులకు చేరువ అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్. చాలా తక్కువ సమయంలోనే బుల్లి తెరపై స్టార్ గా మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందమైన రూపం ఉన్న షామా సికిందర్ వెండి తెర స్టార్ స్థాయి ఇమేజ్ ను తెచ్చుకోవడం జరిగింది. అప్పుడప్పుడు వెండి తెరపై కూడా సందడి చేయడం ద్వారా ఉత్తరాన మంచి పాపులారిటీ ఉన్న స్టార్స్ లో ఈమె ఒకరుగా నిలవడం జరిగింది. ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా మొత్తం పాన్ ఇండియా స్థాయిలో తన అందమైన ఫోటోలతో కన్నుల విందు చేస్తుంది. ఎన్నో అవార్డులతో పాటు, గౌరవాలు, రివార్డులు దక్కించుకున్న షామా సికిందర్ పలు టీవీ షో ల్లో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కూడా నటించి నటిగా తనను తాను ప్రేక్షకులకు చూపించే ప్రయత్నం చేసింది. బుల్లి తెర ద్వారా ఎన్నో పాత్రల్లో కనిపించిన షామా సికిందర్ సినిమాల్లో నటించాలని భావించినా కూడా వచ్చిన ఆఫర్లు ఆమెను సక్సెస్ చేయలేక పోయాయి. అయినా కూడా ఆమె సోషల్ మీడియాలో ప్రస్తుతం స్టార్ ఇమేజ్ తో దూసుకు పోతుంది. ఆమె షేర్ చేసే ప్రతి ఫోటో కూడా లక్షల లైక్స్ ను సొంతం చేసుకుంటూ, మిలియన్ వ్యూస్ ను పొందుతూ ఉన్నాయి. తాజాగా సోషల్ మీడియా ద్వారా నాకు ఇష్టమైన ప్రతిబింబం తో చెక్ ఇన్ చేస్తున్నాను అంటూ కామెంట్ పెట్టి ఈ ఫోటోలను షేర్ చేసింది. అద్దంలో సెల్ఫీ తీసుకుంటూ ఇచ్చిన ఫోజ్ లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రతిబింబం అసలు రూపం కంటే ఇంకాస్త ఎక్కువ అందంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే, వావ్ ఇంతటి అందం కేవలం ఈ అమ్మడికే సొంతం అన్నట్లుగా సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందానికి సిల్వర్ స్క్రీన్ పై దక్కాల్సిన గుర్తింపు, పొందాల్సిన గౌరవం దక్కిందా అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. 1998 లో ఫిరోజ్ ఖాన్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన హిందీ చిత్రం ప్రేమ్ అగ్గన్ తో 16 ఏళ్ల వయసు లో షామా సికిందర్ ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆడిషన్స్ లో పాల్గొని ఫిరోజ్ ఖాన్ ను మెప్పించి అవకాశం దక్కించుకుంది. అప్పటి నుంచి షామా సికిందర్ సినీ కెరీర్ కొనసాగుతూ ఉంది. నాలుగు పదుల వయసు దాటిన తర్వాత కూడా సోషల్ మీడియాలో ఇలాంటి ఫోటోలను షేర్ చేయడం ద్వారా కుర్రకారు కూడా ఈమెకు అభిమానులుగా మారుతున్నారు. ఈమె మళ్లీ సినిమాలు, సిరీస్ లు చేయాలని కోరుకుంటున్న నెటిజన్స్ మరియు ఫ్యాన్స్ చాలా మంది ఉన్నారు.



# పాండే బ్యూటీ భంగిలిమలు వావ్ అనిపించలా!



నేటితరంలో స్పీడున్న భామగా అనన్య పాండే పేరు ఎంతో పాపులరైంది. నటవారసుల్లో అనన్య యూనిక్ బ్యూటీ అన్న టాక్ వినిపిస్తోంది. వరుస ఫోటోషూట్లతో అమ్మడు నిత్యం నెట్టింట వైరల్ అవుతుంటుంది. అనుభవం కొద్ది రాటు దేల్తారు అన్నట్లు అనన్య కూడా ఫ్యాషన్ వరల్డ్ లో అలాగే రాటుదేలుతోంది. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ వేస్తుంది. సెగలు పుట్టించే ఫోటోలతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. తాజాగా అమ్మడు మరికొన్ని పోటోలతో నెటి జనులు ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా స్కిన్ టైట్ దుస్తుల్లో స్టైలిష్ గా అలరిస్తుంది. వైట్ కలర్ బనియన్ పై మల్టీకలర్ డిజైన్ తో కూడిన టైట్ ఫిట్ ప్యాంట్ ధరించింది. ఇతర మ్యాకప్ అలంకరణ అంతే హైలైట్ అవుతుంది. కాళ్లకు హీల్స్ ధరించింది. కెమారాకి అమ్మడు వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కొన్ని స్టైలిష్ ఫోజులు అంతే ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా తన సినిమాని ప్రమోట చేసుకుంటుంది. మీరు కాలీ మీ బె ట్రైలర్ చూసారా? అంటూ నెటి జనుల్ని అడిగింది. చూసిన వాళ్లంతా చూసినట్లు..చూడని వాళ్లంతానం ఇచ్చారు. అయితే ఆ ట్రైలర్ కంటే నెట్టింట మీరు చూపించే టీజరే బాగుందంటూ? ఓ నుడు చూడనట్లు సమాధానెటి జఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం ఈ ఫోటోలు, కామెంట్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక బాలీవుడ్ లో అమ్మడి కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగులో లైగర్ ప్లాప్ అయిన అనంతరం అక్కడ ఏమాత్రం సమయం వృద్ధా చేయకుండా బాలీవుడ్ కి వెళ్లిపోయింది. లక్కీగా అవకాశాలు బాగానే అందుకుంది. ఇప్పుడిప్పుడే సక్సెస్ బ్యూటీగా పికప్ అవుతుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో రెండు..మూడు సినిమాలున్నాయి.